జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఉన్న స్టాఫ్ రిపోర్టర్, ఏజెన్సీ/కార్య ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

94402 31967

రంగారెడ్డి ఆదివారం 8 నవంబర్ 2026 సంపుటి : 17 సంచిక : 127 పేజీలు : 8 వెల : 1/- RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం, దక్షిణాయనం వర్షఋతువు ఆశ్వయుజ మాసం బహుళపక్షం: శరద్ ఋతువు ఆయనం: దక్షిణాయనం విశేషం: అమావాస్య, ఉపవాస, నరక చతుర్దశి, లక్ష్మీ పూజ సూర్యోదయం: 6.03 సూర్యాస్తమయం: 5.19 చంద్రోదయం: 5.49 చంద్రాస్తమయం: 4.46 తిథి: బహుళ చతుర్దశి ఉ. 10.26 వరకు, తదుపరి అమావాస్య వర్జ్యం: నక్షత్ర పూర్వభాగా ఉంది యోగం: ఆయుష్మాన్ తె. 3.44 వరకు, తదుపరి సౌభాగ్యం కరణం: శకుని ఉ. 10.26 వరకు, తదుపరి చతుష్పాదం రా. 10.43 వరకు, తదుపరి నాగం

Published From RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail : prajajyothidaily@gmail.com

'మియాపూర్'పై ముందుకెళ్లేదెలా?





హైదరాబాద్: సుప్రీంకోర్టు తీర్పు ద్వారా సంక్రమించిన మియాపూర్‌లోని 550 ఎకరాల భూములను ఆదాయ వనరుగా ఎలా మార్చుకోవాలి? ఇందుకోసం ఏం చేయాలన్న దానిపై రాష్ట్ర ప్రభుత్వ కసరత్తు వేగిరమైంది. ఈ భూములను ఏ పద్ధతిలో? ఎవరి ద్వారా అమ్మాలి? ఈ భూముల వేలం ప్రక్రియలో ఏ ప్రభుత్వ సంస్థ ద్వారా ముందుకెళ్లాలన్న దానిపై కీలక చర్చ జరిగింది. ఆదాయ వనరుల సమీకరణపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన మంత్రివర్గం ఉపసంఘం భేటీలో జరిగిన ఈ చర్చలో మియాపూర్ భూములను హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ)కు అప్పగించాలన్న ప్రాథమిక నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఈ భూములను ఏం చేయాలన్న దానిపై నెలరోజుల్లోగా సమగ్ర నివేదిక ఇవ్వాలని, ఈ నివేదిక అనంతరం మరోమారు ఉపసంఘం భేటీలో చర్చించి నిర్ణయం తీసుకుందామని హెచ్ఎండీఏ అధికారులను ఉపసంఘం ఆదేశించినట్టు సమాచారం.

అయితే, మియాపూర్ చుట్టూ పారిశ్రామిక పార్కులు ఇప్పటికే వ్యవస్థీకృతమైన నేపథ్యంలో ప్రభుత్వానికి ఇప్పుడు దఖలు పడిన భూములను కూడా తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (టీజీఐఐసీ) ద్వారా అమ్మించాలనే అంశంపై కూడా ఉపసంఘం చర్చించినట్లు తెలిసింది.

గుట్టలెన్ని.. పుట్టలెన్ని?

మియాపూర్ గ్రామంలోని సర్వే నంబర్ 100, 101లో ఉన్న 550 ఎకరాల భూముల అంశంపై మంత్రివర్గ ఉపసంఘంలో చాలాసేపు చర్చ జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక, భవిష్యత్ అవసరాలకు వీటిని ఎలా వినియోగించుకునే అవకాశముందన్న దానిపై హెచ్ఎండీఏ అధికారులు వివరించారు. 2012లోనే ఈ భూములను హెచ్ఎండీఏకు కేటాయించారని, ఈ భూముల్లో ఇండస్ట్రియల్, ఎడ్యుకేషనల్, రెసిడెన్షియల్ హబ్‌ల ఏర్పాటుకు మెరుగైన అవకాశాలున్నాయని మంత్రివర్గ ఉపసంఘం దృష్టికి తీసుకువచ్చారు. హెచ్ఎండీఏ అధికారుల వివరణ అనంతరం ఉపసంఘం సభ్యులు మాట్లాడుతూ అసలు ఈ భూముల్లో ఎంత విస్తీర్ణం ఇప్పటికప్పుడు అమ్మకానికి అనువుగా ఉంది? గుట్టలు ఎన్ని ఎకరాల్లో ఉన్నాయి? ప్రస్తుత మార్కెట్‌లో ఈ భూమి విలువ ఎంత ఉందన్న దానిపై ఆరా తీయగా, ఎకరం ఇక్కడ రూ.50 కోట్ల వరకు అమ్ముడవుతుందని, 550 ఎకరాల అమ్మకం ద్వారా కనీసం రూ. 25 వేల కోట్ల వరకు ప్రభుత్వ ఖజానాకు సమకూరుతాయని అధికారులు వివరించారు. ఈ నేపథ్యంలో ఈ భూములకు సంబంధించి అన్ని అంశాలపై డిసెంబర్‌లో మొదటి వారం కల్లా నివేదిక తయారు చేయాలని, ఈ నివేదికను బట్టి హెచ్ఎండీఏ ఎలా ముందుకెళ్లాలన్న దానిపై నిర్ణయం తీసుకుంటామని ఉపసంఘం స్పష్టం చేసింది.

ఐఐసీ ద్వారా వెళ్దామా?

ఈ చర్చలో భాగంగానే హెచ్ఎండీఏ కాకుండా టీజీఐఐసీ ద్వారా మియాపూర్ భూములను వేలం పెట్టే అంశం కూడా ప్రస్తావనకు వచ్చింది. ఈ భూముల చుట్టూనే బొల్లారం, పటాన్‌చెరు, బాచుపల్లి పారిశ్రామిక ప్రాంతాలతో పాటు హఫీజ్‌పేట మినీ ఇండస్ట్రియల్ ఎస్టేట్ విస్తరించి ఉన్నాయని, ఇక్కడ కూడా పారిశ్రామికాభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవడం మంచిదనే అభిప్రాయం వ్యక్తమైంది. హెచ్ఎండీఏ కంటే టీజీఐఐసీ వేలం ద్వారానే ఎక్కువ ఆదాయం వస్తుందని, బడా పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహకాలివ్వడం ద్వారా టీజీఐఐసీ పేరిట భూములను అమ్మితే ఈ ప్రాంతంలో రియల్ ఎస్టేట్ రంగం కూడా అభివృద్ధి చెందుతుందనే అభిప్రాయం వచ్చింది. హైటెక్‌సిటీ, మైండ్‌స్పేస్ ఐటీ పార్కు, సైబర్ టవర్స్, గచ్చిబౌలి, మాదాపూర్ ఐటీ కారిడార్ల ద్వారా రోడ్డు మార్గంలో ఈ భూములను చేరుకునే అవకాశమున్నందున అన్ని కోణాల్లో ఆలోచించి ఇక్కడ భూములను ఏవిధంగా సద్వినియోగం చేసుకోవచ్చనే పలు ప్రతిపాదనలు కూడా ఉపసంఘం చర్చలో వచ్చినట్లు సమాచారం. ఇంటిగ్రేటెడ్ కమర్షియల్ బిజినెస్ హబ్, ఫార్మా పరిశోధన కేంద్రాలు, కన్వెన్షన్ ట్రేడ్ సెంటర్లు, విద్య, వైద్య పరిశోధన కేంద్రాలు, లాజిస్టిక్స్ లాంటి రంగాల అభివృద్ధికి గల అవకాశాలపై కూడా ఈ సమావేశంలో చర్చ జరిగిందని సమాచారం. కాగా, మరో నెలరోజుల్లో హెచ్ఎండీఏ నివేదిక వచ్చిన అనంతరం ఈ భూముల అమ్మకానికి సంబంధించిన కసరత్తు మరింత వేగిరమవుతుందని ఇందుకు సంబంధించిన తుది నిర్ణయం డిసెంబర్‌లో తీసుకుంటారనే చర్చ ఆర్థిక శాఖ వర్గాల్లో జరుగుతోంది.

ముసాయిదా ఓటరు జాబితాలో పేరు లేని అర్హులైన ఓటర్లకు మరో అవకాశం

ఈ నెల 21వ తేదీలోగా ప్రక్రియ పూర్తి చేయాలి

అర్హులైన ఓటర్లకు మరో అవకాశం కల్పించాలి

రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్



సిద్దాపూర్ డంపింగ్ యార్డుకు బ్రేక్..

మంత్రి ప్రకటనతో 60 గ్రామాలకు ఊరట!

"సిద్దాపూర్‌కు డంప్‌యార్డు రానివ్వం".. మంత్రి పొంగులేటి స్పష్టమైన హామీ

సమస్యను ముఖ్యమంత్రి, మంత్రి దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..

పట్టువదలని ప్రయత్నాలకు ఫలితం

వంద రోజులకు పైగా సాగుతున్న ప్రజా ఉద్యమానికి కీలక మలుపు

షాద్‌నగర్ రాజకీయాల్లో కీలక మలుపు



ఒడిశా టు ముంబై గంజాయి రవాణా 60 కేజీల గంజాయి స్వాధీనం





హైదరాబాద్ నవంబర్ 7 (ప్రజా జ్యోతి) :అంతర్రాష్ట్ర గంజాయి రవాణా ముఠా గుట్టును మల్కాజిగిరి పోలీసులు రట్టు చేశారు.ఒడిశా నుంచి హైదరాబాద్ మీదుగా ముంబైకి కారులో తరలిస్తున్న సుమారు రూ.30 లక్షల విలువైన 60 కిలోల గంజాయిని ఎస్ఓటీ ఎల్‌బీనగర్ జోన్, పోచారం ఐటీ కారిడార్ పోలీసులు సంయుక్తంగా స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు.ఎల్బీనగర్ జోన్ డీసీపీ అనురాధ మాట్లాడుతూ మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి ఆదేశాల మేరకు విశ్వసనీయ సమాచారం ఆధారంగా ఘట్‌కేసర్ మండలం అన్నోజిగూడ గ్రామ శివారులోని మసాలా కంపెనీ సమీపంలో పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో నవంబర్ 7న ఉదయం 11.30 గంటల సమయంలో మారుతీ సుజుకీ ఎస్ఎక్స్4 కారును అడ్డగించి తనిఖీ చేయగా.. వెనుక సీటు వెనుక భాగంలో దాచిన 60 ప్యాకెట్ల గంజాయి బయటపడింది.ఈ వ్యవహారంలో హైదరాబాద్‌లోని బండ్లగూడకు చెందిన మహమ్మద్ అమీర్ (28), చంద్రాయణగుట్ట తూర్ కాలనీకి చెందిన మహమ్మద్ ఇమ్రాన్ ఉద్దీన్ అలియాస్ ఇమ్రాన్ అలియాస్ జిద్దీ (35)లను పోలీసులు అరెస్టు చేశారు.

సిద్దాపూర్ డంపింగ్ యార్డుకు బ్రేక్..

మంత్రి ప్రకటనతో 60 గ్రామాలకు ఊరట!

“సిద్దాపూర్‌కు డంప్‌యార్డు రానివ్వం”.. మంత్రి పొంగులేటి స్పష్టమైన హామీ

సమస్యను ముఖ్యమంత్రి, మంత్రి దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..

పట్టువదలని ప్రయత్నాలకు ఫలితం

వంద రోజులకు పైగా సాగుతున్న ప్రజా ఉద్యమానికి కీలక మలుపు

షాద్‌నగర్ రాజకీయాల్లో కీలక మలుపు



కొత్తూరు నవంబర్ 07 (ప్రజా జ్యోతి) ఒక సమస్యను గుర్తించడం ఒక ఎత్తయితే.. దానికి పరిష్కారం చూపించే దిశగా అధికార యంత్రాంగాన్ని కదిలించడం మరో ఎత్తు. ప్రజల ఆందోళనను అర్థం చేసుకుని, వారి పక్షాన నిలబడి ప్రభుత్వ పెద్దల దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కార మార్గం చూపించేందుకు కృషి చేస్తే ప్రజాప్రతినిధిగా దాని ఫలితం ఎలా ఉంటుందో సిద్దాపూర్ డంపింగ్ యార్డు వ్యవహారం మరోసారి చాటిచెప్పింది. హైదరాబాద్ నగరంలోని చెత్తాచెదారాలను గ్రామీణ ప్రాంతాలకు తరలించి పర్యావరణాన్ని కలుషితం చేసే ఎకో టౌన్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ 60 గ్రామాల ప్రజలు వంద రోజులకు పైగా పోరాటం చేస్తున్న నేపథ్యంలో రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేసిన ప్రకటన సిద్దాపూర్ గ్రామస్తులకు పెద్ద ఊరటనిచ్చింది. సిద్దాపూర్‌కు డంపింగ్ యార్డు రానివ్వబోమని మంత్రి స్పష్టం చేయడంతో ప్రజా ఉద్యమంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ సమస్య పరిష్కార దిశగా స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ చేసిన ప్రయత్నాలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి.

కొత్తూర్ మండల పరిధిలోని సిద్దాపూర్ గ్రామ శివారులో సుమారు 160 ఎకరాల భూమిలో ఎకో టౌన్ ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ ప్రతిపాదన స్థానికంగా తీవ్ర ఆందోళనకు కారణమైంది. హైదరాబాద్‌లోని జవహర్‌నగర్ ప్రాంతంలో పేరుకుపోయిన చెత్తాచెదారాలను ఇక్కడికి తరలించి రీసైక్లింగ్ చేసే ఆలోచనతో ప్రభుత్వం జీవో నంబర్ 641ను విడుదల చేసి ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రక్రియను ప్రారంభించింది. అయితే ఈ నిర్ణయంతో సిద్దాపూర్‌తో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజల్లో ఆందోళన మొదలైంది. డంపింగ్ యార్డు ఏర్పాటు చేస్తే భూముల విలువలు పడిపోవడంతో పాటు గాలి, నీరు కలుషితమై సుమారు 60 గ్రామాల ప్రజల ఆరోగ్యంపై ప్రభావం పడుతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధానంగా వ్యవసాయంపై ఆధారపడిన రైతులు తమ భవిష్యత్తుపై ఆందోళన చెందుతూ ఉద్యమానికి శ్రీకారం చుట్టారు.

60 గ్రామాల ప్రజల ఉద్యమం.. వంద రోజులకు పైగా పోరాటం

డంపింగ్ యార్డు ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ లంబాడి హక్కుల పోరాట సమితి నాయకుడు రాంబాబు నాయక్ చైర్మన్‌గా, కార్మిక సంక్షేమ సంఘం నాయకుడు పినపాక ప్రభాకర్ కన్వీనర్‌గా సిద్దాపూర్ డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాట జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటైంది. జేఏసీ ఆధ్వర్యంలో ధర్నాలు, రాస్తారోకోలు, నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉద్యమాన్ని గ్రామగ్రామాన విస్తరించారు. తాజాగా రిలే నిరాహార దీక్షలు సైతం చేపట్టి, అవసరమైతే ఆమరణ నిరాహార దీక్షలకు కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. చుట్టుపక్కల 60 గ్రామాల ప్రజలు ఈ పోరాటానికి మద్దతుగా తరలిరావడంతో ఉద్యమం మరింత ఉధృతమైంది. ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి, బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్, మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్, బీజేపీ నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి తదితర రాజకీయ నాయకులు కూడా ఉద్యమానికి మద్దతు ప్రకటించారు.మొదటి నుంచీ ప్రజలకు అండగా ఎమ్మెల్యే శంకర్.. ప్రభుత్వ పెద్దలతో చర్చలు ఈ సమస్యపై మొదటి నుంచీ స్పందించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సిద్దాపూర్ ప్రాంతానికి డంపింగ్ యార్డు రాకుండా చూస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రజల ఆందోళనను కేవలం స్థానిక సమస్యగా కాకుండా, వేలాది కుటుంబాల ఆరోగ్యం, పర్యావరణం, రైతుల జీవనాధారంతో ముడిపడిన అంశంగా పరిగణించారు. ఈ విషయాన్ని శాసనసభలోనూ ప్రస్తావించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి సిద్దాపూర్ ప్రజల అభ్యంతరాలు, పరిసర గ్రామాల ఆందోళనలు, డంపింగ్ యార్డు వల్ల ఎదురయ్యే పరిణామాలను వివరించారు. ప్రజల అభిప్రాయాలను ప్రభుత్వ పెద్దలకు తెలియజేస్తూ ఈ ప్రతిపాదనను నిలిపివేయాలని తన వంతు ప్రయత్నాలు కొనసాగించారు.

మంత్రి ప్రకటనతో కదిలిన ఉద్యమం.. ఎమ్మెల్యే కృషికి ప్రశంసలు

శనివారం నందిగామ మండలంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్వయంగా సిద్దాపూర్ డంపింగ్ యార్డు అంశంపై స్పందిస్తూ అక్కడికి డంపింగ్ యార్డు రానివ్వబోమని స్పష్టం చేశారు. మంత్రి నోటి నుంచి వచ్చిన ఈ ప్రకటనతో వంద రోజులకు పైగా ఆందోళన చేస్తున్న సిద్దాపూర్, పరిసర గ్రామాల ప్రజల్లో ఆశలు చిగురించాయి. ఒకవైపు ప్రజా సంఘాలు, ప్రతిపక్ష నాయకులు ఉద్యమానికి మద్దతుగా నిరసనలు కొనసాగిస్తుండగా, మరోవైపు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రభుత్వ పెద్దలతో నేరుగా చర్చలు జరుపుతూ సమస్యకు పరిష్కారం చూపే దిశగా చేసిన ప్రయత్నాలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

మంత్రి పొంగులేటి ప్రకటన చేస్తున్న సమయంలో అక్కడున్న నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే శంకర్ కృషిని అభినందిస్తూ కరతాళ ధ్వనులతో హర్షం వ్యక్తం చేయడం విశేషం. ప్రజల నుంచి వచ్చిన నిరసనను ప్రభుత్వానికి చేరవేయడమే కాకుండా, ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రి స్థాయిలో చర్చించి సానుకూల ప్రకటన వచ్చేలా కృషి చేయడం ఎమ్మెల్యే చొరవకు నిదర్శనంగా కాంగ్రెస్ శ్రేణులు అభివర్ణిస్తున్నాయి.

ఒక ప్రజా సమస్య పరిష్కారం కావాలంటే కేవలం ఆందోళనలు, విమర్శలతోనే సరిపోదని, ప్రజల గొంతుకను ప్రభుత్వ పెద్దల వరకు తీసుకెళ్లి నిర్ణయాత్మక స్థాయిలో ప్రయత్నాలు చేయడం కూడా అవసరమని ఈ పరిణామం మరోసారి స్పష్టం చేస్తోంది. సిద్దాపూర్ డంపింగ్ యార్డు విషయంలో మంత్రి పొంగులేటి ఇచ్చిన హామీ, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేసిన నిరంతర ప్రయత్నాలు ప్రజలకు ఊరటనిచ్చాయి. అయితే మంత్రి ప్రకటనకు అనుగుణంగా అధికారిక నిర్ణయం, తదుపరి ఉత్తర్వులు వెలువడాల్సి ఉండటంతో గ్రామస్తులు తుది పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నారు.

కమ్యూనిటీ భవనాల నిర్మాణానికి స్థల పరిశీలన

పీవీ ఎన్‌క్లేవ్, గంగపుత్ర సంఘం సమస్యల పరిష్కారానికి కృషి

అధికారులతో కలిసి పర్యటించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏనుగుల తిరుపతి



బోయినిపల్లి, నవంబర్ 7.(ప్రజా జ్యోతి): ఓల్డ్ బోయినిపల్లి డివిజన్ పరిధిలోని పీవీ ఎన్‌క్లేవ్ కాలనీ, గంగపుత్ర సంఘంలో రెండు కమ్యూనిటీ భవనాల నిర్మాణానికి సంబంధించి శనివారం స్థల పరిశీలన చేపట్టారు. మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ ఆదేశాల మేరకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏనుగుల తిరుపతి సంబంధిత అధికారులతో కలిసి ఆయా ప్రాంతాల్లో పర్యటించారు.ఈ సందర్భంగా కమ్యూనిటీ భవనాల నిర్మాణానికి అనువైన స్థలాలను పరిశీలించి, స్థానిక కాలనీవాసులతో మాట్లాడారు. కాలనీల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలపై కూడా ఆరా తీశారు. విద్యుత్ స్తంభాలు, వైర్ల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా డ్రైనేజీ సమస్యలను పరిశీలించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.స్థల పరిశీలనలో పాల్గొన్న డీఈ సునీత, ఏఈ సౌందర్య సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కమ్యూనిటీ భవనాల నిర్మాణానికి సంబంధించి వీలైనంత త్వరగా అంచనా వ్యయాలు (ఎస్టిమేషన్లు) రూపొందించి తదుపరి చర్యలు తీసుకుంటామని సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏనుగుల తిరుపతి, డివిజన్ అధ్యక్షుడు నల్లోళ్ల శేఖర్, గిరీష్, నాగరాజు, రమేష్, రజనీకాంత్, కాలనీ అధ్యక్షులు సందిరి శంకర్, వేణుగోపాల్ సింగ్, కాలనీ పెద్దలు జె.వి. శ్రీనివాస్, నర్సింహ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ప్రజా ప్రభుత్వం అండ

29 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

ఎమ్మెల్యే శ్రీగణేష్



బోయిన్ పల్లి, నవంబర్ 7.(ప్రజా జ్యోతి): పేద కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలోని తిరుమలగిరి మండలానికి చెందిన 29 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను శనివారం తన క్యాంపు కార్యాలయంలో ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహాలు తల్లిదండ్రులకు ఆర్థిక భారంగా మారకూడదనే గొప్ప ఉద్దేశంతో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఈ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక సహాయం అందిస్తూ పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు.మహిళా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి తీసుకుంటున్న నిర్ణయాలు పేద కుటుంబాలకు ఎంతో మేలు చేస్తున్నాయని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తిరుమలగిరి ఎమ్మార్వో భిక్షపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

బాపూజీ హైస్కూల్‌లో ఘనంగా దీపావళి వేడుకలు

విద్యార్థుల ఆనందోత్సాహాల మధ్య వైభవంగా దీపావళి సంబరాలు

కుత్బుల్లాపూర్ నవంబర్ 7(ప్రజా జ్యోతి) జగద్గిరిగుట్ట స్థానిక వెంకటేశ్వర నగర్, జగద్గిరిగుట్టలోని బాపూజీ హైస్కూల్‌లో దీపావళి పండుగను పురస్కరించుకొని వేడుకలను ఎంతో ఘనంగా, ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణను రంగురంగుల అలంకరణలు, దీపాలు, విద్యుత్ కాంతులతో అందంగా ముస్తాబు చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని పండుగ వాతావరణాన్ని మరింత శోభాయమానంగా మార్చారు.ఈ సందర్భంగా విద్యార్థులకు దీపావళి పండుగ యొక్క విశిష్టత, ఆధ్యాత్మిక ప్రాముఖ్యత, భారతీయ సంస్కృతి మరియు సంప్రదాయాల గురించి ఉపాధ్యాయులు వివరించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి, అజ్ఞానంపై జ్ఞానం సాధించిన విజయానికి, చీకటిపై వెలుగు సాధించిన విజయానికి దీపావళి ప్రతీకగా నిలుస్తుందని తెలియజేశారు.విద్యార్థులు దీపాల వెలుగులతో తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. పండుగల ద్వారా విద్యార్థుల్లో ఐకమత్యం, సోదరభావం, పరస్పర గౌరవం, ప్రేమానురాగాలు మరియు సామాజిక బాధ్యత వంటి విలువలు పెంపొందుతాయని పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు.ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించారు. దీపావళి పండుగను ఆనందంగా జరుపుకోవడంతో పాటు పర్యావరణానికి హాని కలిగించని విధంగా, శబ్ద మరియు వాయు కాలుష్యాన్ని తగ్గిస్తూ సురక్షితమైన పద్ధతుల్లో పండుగను జరుపుకోవాలని సూచించారు. మట్టి ప్రమిదలు వెలిగించడం, ఇతరులకు సహాయం చేయడం, పేదలకు ఆనందాన్ని పంచడం వంటి మంచి అలవాట్లను విద్యార్థులు అలవరచుకోవాలని తెలిపారు. పాఠశాలలో నిర్వహించిన ఈ వేడుకలు విద్యార్థుల్లో ఎంతో ఉత్సాహాన్ని నింపాయి. చదువుతో పాటు భారతీయ పండుగలు, సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన కల్పించడం కూడా విద్యలో ముఖ్యమైన భాగమని బాపూజీ హైస్కూల్ యాజమాన్యం పేర్కొంది.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొని వేడుకలను



విజయవంతం చేశారు.ఈ సందర్భంగా బాపూజీ హైస్కూల్ యాజమాన్యం విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మరియు శ్రేయోభిలాషులందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆరోగ్యం, ఐశ్వర్యం, జ్ఞానజ్యోతులు నిండాలని ఆకాంక్షించింది.”ప్రతి ఇంటా దీపాల వెలుగు విరజిల్లాలి... ప్రతి మనసులో ఆనందం వెల్లివిరియాలి... ప్రతి విద్యార్థి జీవితంలో జ్ఞానజ్యోతి ప్రకాశించాలి!”బాపూజీ హైస్కూల్
వెంకటేశ్వర నగర్, జగద్గిరిగుట్ట, కూకట్‌పల్లి మండలం, మేడ్చల్ జిల్లా, హైదరాబాద్

మాధవ నగర్‌లో స్ట్రీమ్ డెంటల్ కేర్ ప్రారంభం.. ఆధునిక దంత వైద్య సేవలు

ఎల్బీనగర్ నవంబర్ 7 (ప్రజా జ్యోతి) ఎల్బీనగర్ పరిసర ప్రాంత ప్రజలకు అత్యాధునిక దంత వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో కర్మన్‌ఘాట్ డివిజన్ మాధవ నగర్ కాలనీ రోడ్ నంబర్ 10లో స్ట్రీమ్ డెంటల్ కేర్, మ్యాక్సిలోఫేషియల్ అండ్ ఇంప్లాంట్ సెంటర్ ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే పల్లె వెంకట్ రెడ్డి, ఎమ్మెల్సీ నీలికంటి సత్యం, మాధవ నగర్ కాలనీ అధ్యక్షుడు గోపాల్ ముదిరాజ్ హాజరయ్యారు. ఆసుపత్రి నిర్వాహకులు చిలువేరు అశోక్, ప్రముఖ దంత వైద్య నిపుణులు డాక్టర్ మనోజ్ కుమార్ చిలువేరు కార్యక్రమంలో పాల్గొన్నారు.
ఈ కేంద్రంలో డెంటల్ ఇంప్లాంట్స్, రూట్ కెనాల్, బ్రేసెస్, ఓరల్ సర్జరీ, ఫేషియల్ ఎస్తెటిక్స్ తదితర ఆధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ స్థానిక ప్రజలకు ఆధునిక వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చిలువేరు శ్రీనివాస్, బొడ్ల మల్లికార్జున్ గుప్తా, మణిపాల్ రెడ్డి, మోహన్ రెడ్డి, ముత్యాలు, కడారి రాజేష్ యాదవ్, సత్యనారాయణ, లక్ష్మారెడ్డి, అడ్వకేట్ ప్రభాకర్ రెడ్డి తదితర కాలనీవాసులు పాల్గొన్నారు.

భర్తలు తేస్తారు.. భార్యలు అమ్ముతారు డిఫెన్స్ మద్యం

ఎన్ ఫోర్స్ మెంట్ అసిస్టెంట్ కమిషనర్ ప్రదీప్ రావు

శేరిలింగంపల్లి,నవంబర్ 07 (ప్రజాజ్యోతి): ఆల్వాల్‌లో రెండు చోట్ల భారీగా పట్టి బడిన డిఫెన్స్ మద్యం డిపెన్స్ మద్యం బాటిళ్ల అమ్మకాలు ఆల్వాల్ ప్రాంతంలో రోజు రోజుకు పెరుగుతున్నాయి.చేసినంతా కాలంలో డిఫెన్స్‌లో ఉద్యోగం చేస్తారు.పదవీ విరణ అనంతరం హుందాగా జీవించాల్సిన కొందరు మాజీ సైనికులు డిఫెన్స్ క్యాంటిన్లలో తమ కోటాతోపాటు ఇతరుల కోటా కిందా వచ్చే మద్యం బాటిళ్లను తక్కువ ధరలకు కొనుగోలు చేసి భార్యల చేత అమ్మకాలు సాగిస్తున్న ఘటనలు ఆల్వాల్‌లో ఎక్సైజ్ స్టేట్ టాస్క్ ఫోర్స్ టీమ్,ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్‌లు 163 మద్యం బాటిళ్లను పట్టుకున్నారు.వివరాల్లోకి వెళితే..

మల్కాజిగిరి ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ ప్రదీప్‌రావు,టీమ్ సభ్యులు సరస్వతీనగర్ లోతుకుంటలో మన్యం నాగప్రసన్న,రామాంజనేయులు ఇంట్లో డిపెన్స్ మద్యం అమ్మకాలు జరుగు తున్నాయనే సమాచారం మేరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్ తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో 96 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. రామాంజనేయులు డిపెన్స్ మద్యం బాటిళ్లను తీసుక వస్తే ఇంట్లో ఉండే రామాంజ నేయులు భార్య మన్యం నాగ ప్రసన్న మద్యం అమ్మకాలు







సాగిస్తూ ఉంది.భార్య భర్తలు ఇద్దరిపై కేసు నమోదు చేశారు.భార్య నాగ ప్రసన్నను అరెస్టు చేసి ఆల్వాల్ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించి నట్లు అసిస్టెంట్ కమిషనర్ ప్రదీప్‌రావు తెలిపారు.మరో కేసులో 67 డిపెన్స్ మద్యం బాటిళ్ల పట్టివేత.. ఆల్వాల్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో న్యూ బోయినిపల్లి సౌజన్య కాలనీలో ఎక్సైజ్ స్టేట్ టాస్క్‌ఫోర్స్‌టీమ్ బీ సీఐ గణపతిరెడ్డి సిబ్బంది కలిసి ముసిమి లెంక (39)అనే మహిళ ఇంట్లో 67డిపెన్స్ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసులో మద్యం అమ్మకాలు జరుపుతున్న మహిళలను అరెస్టు చేసి ఆల్వాల్ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించినట్లు సీఐ గణపతిరెడ్డి తెలిపారు.రెండు కేసుల్లో పట్టుకున్న మద్యం విలువ రూ. 2.11 లక్షలుగా ఉంటుందని అంచనా వేశారు.

రైతులకు ఖేత్ బచావో అభియాన్ పై అవగాహన

వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటలు వేసుకోవాలి

మండల వ్యవసాయ శాఖ అధికారిని విద్యాదారి



ఇబ్రహీంపట్నం నవంబర్ 7 ప్రజాజ్యోతి: వాతావరణ మార్గం మార్పులకు అనుగుణంగా పంటలు వేసుకోవాలని ఎంఏఓ రైతులకు సూచించారు. ఇబ్రహీంపట్నం మండలం, ఎలిమినేడు గ్రామంలో ఈ రోజు రైతులకు నేల ఆరోగ్య పరిరక్షణ, భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగం, పశువుల సంరక్షణ, సుస్థిర వ్యవసాయ పద్ధతులపై, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించి అవగాహన కల్పించడం జరిగిందని, మండల వ్యవసాయ శాఖ అధికారిని విద్యాదారి తెలిపారు. ఈ సందర్భంగా ఎంఏఓ విద్యాదారి మాట్లాడుతూ... రైతులకు భూసార పరిరక్షణ, సమతుల్య ఎరువుల వినియోగం, సేంద్రియ ఎరువుల ప్రాధాన్యత, పంట అవశేషాల నిర్వహణ, సమగ్ర పోషక యాజమాన్యం, సమగ్ర సస్యరక్షణ, నీటి సంరక్షణ, పంటల వైవిధ్యీకరణ, స్థిరమైన పోషక యాజమాన్య పద్ధతులు, ప్రకృతి వ్యవసాయం వంటి అంశాలను వాతావరణ మార్పులకు అనుగుణంగా వ్యవసాయ పద్ధతుల అమలుపై అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. పశువుల మేత గురించి వీబీజిఆర్ఏఎంజిలో పది పశువులు ఉన్న రైతులకు ఒక ఎకరాకు 14వేల రూపాయల వరకు పశుగ్రాసం, పనిదినాల పథకం అందుబాటులో ఉందని తెలిపారు. భూగర్భ జలాలు తగ్గుతున్న నేపథ్యంలో యాసంగిలో వరి పంట కాకుండా తక్కువ నీటితో పండే కొర్ర, రాగి, సజ్జ, ఆరుతడి పంటలు ప్రొద్దుతిరుగుడు, నునేగింజలు లేదా పశు గ్రాసం సాగు చేసుకోవాలని తెలియచేశారు. గ్రామ కార్యదర్శి రవీందర్ ఉపాధి హామీ పనులలో భాగంగా రైతులు వర్షపు నీరు నిల్వ చేసుకునే విధాన ఫారం పాండ్స్, బోర్వెల్ రీఛార్జ్, ఇంకుడు గుంతలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వెటర్నరీ డాక్టర్ ఆనంద్ రెడ్డి పశుగ్రాసం కొరత ఎదురుకునేందుకు బహు వార్షిక 3వ సంవత్సరం పశుగ్రాసం ఎన్ఆర్ఎల్ఏం పథకానికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పశువులకు నీటి తొట్టీలు, కొట్టం ఉపాధి హామీలో దరఖాస్తు చేసుకోవాలని, వచ్చేనెలలో గాలికుంటూ వ్యాధి టీకాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. గ్రామ సర్పంచ్ యాదమ్మ మాట్లాడుతూ... రైతులు ఈ పథకాలన్నీ సద్వినియోగం చేసుకోవాలని, అధికారులు సూచించిన విధంగా ఆరుతడి పంటలు వేసుకోవాలని, ఎల్ నీనో ప్రభావం బారిన పడకుండా ఉండాలని రైతులకు ఆమె సూచించారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ రైతులు, వార్డు మెంబర్లు, వ్యవసాయ శాఖ, వెటర్నరీ డాక్టర్ గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత రేషన్ కిట్ల పంపిణీ

పేద కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ

ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్, నవంబర్ 7, (ప్రజాజ్యోతి): చర్లపల్లి లో సమాజ సేవే లక్ష్యంగా ముకుల్ మాధవ్ ఫౌండేషన్ (ఎం ఎం ఎఫ్), ఫినోలెక్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో చర్లపల్లిలో నిర్వహించిన భారీ ఉచిత రేషన్ కిట్ల పంపిణీ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నమోదు చేసుకున్న అర్హులైన పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులతో కూడిన రేషన్ కిట్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఒక్కో కిట్ విలువ రూ.1,500 కాగా, పేద కుటుంబాలకు దీపావళి పండుగ వేళ నిత్యావసర సరుకులు అందించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ముకుల్ మాధవ్ ఫౌండేషన్, ఫినోలెక్స్ ఇండస్ట్రీస్ సంయుక్తంగా 18 రాష్ట్రాల్లోని 22 ప్రాంతాలలో మొత్తం 11,295 రేషన్ కిట్లను పంపిణీ చేస్తూ లక్షకు పైగా పేద ప్రజలకు ప్రయోజనం చేకూర్చేలా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం గొప్ప విషయమన్నారు.ఈ సందర్భం గా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ఫినోలెక్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ముకుల్ మాధవ్ ఫౌండేషన్ సమాజం పట్ల బాధ్యతతో చేపట్టిన ఈ గొప్ప సేవా కార్యక్రమాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని తెలిపారు. పేద ప్రజలకు నిత్యావసర సరుకులు అందించడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ముకుల్ మాధవ్ ఫౌండేషన్ 1999 నుంచి ఆరోగ్యం, విద్య తదితర రంగాల్లో విశేష సేవలందిస్తూ పేద ప్రజల సంక్షేమానికి కృషి చేస్తోంది. పూణేలోని కె ఈ ఎం ఆసుపత్రిలో పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ ఏర్పాటు, పేద విద్యార్థులకు జాతీయ, అంతర్జాతీయ స్కాలర్‌షిప్‌లు, టీబీ ముక్త్ భారత్ అభియాన్‌కు మద్దతుగా పోషకాహార కిట్ల పంపిణీ వంటి అనేక కార్యక్రమాలను నిర్వహిస్తోంది. చర్లపల్లి ప్రాంతంలో ఫినోలెక్స్ ఇండస్ట్రీస్ పూణే, హైదరాబాద్ బృంద సభ్యులు, స్థానిక డిస్ట్రిబ్యూటర్ నల్లపాటి బసంత్ గుప్తా ఆధ్వర్యంలో ఈ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పన్నాల దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్ శ్రీనివాస్ రెడ్డి చర్లపల్లి బి ఆర్ ఎస్ నాయకులు మహేష్, నాగారం బాబు ,జీఎం జి ఎల్ వి బాబు చర్లపల్లి అసోసియేషన్ మాజీ చైర్మన్ రోషిరెడ్డి, దస్తగిరి రెడ్డి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ముసాయిదా ఓటరు జాబితాలో పేరు లేని అర్హులైన ఓటర్లకు మరో అవకాశం

ఈ నెల 21వ తేదీలోగా ప్రక్రియ పూర్తి చేయాలి

అర్హులైన ఓటర్లకు మరో అవకాశం కల్పించాలి

రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్



ఇబ్రహీంపట్నం నవంబర్ 7 ప్రజాజ్యోతి: ఎస్ఐఆర్ (ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ) ప్రక్రియలో భాగంగాముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు నమోదు కాని అర్హులైన ఓటర్లకు తుది జాబితాలో పేరు చేర్చుకునేందుకు మరో అవకాశం కల్పించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. అర్హులైన ఓటర్లకు మరో అవకాశం కల్పించాలి...శనివారం ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్ఐఆర్ ప్రక్రియపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గైర్హాజరు, నివాసం మారిన, మరణించిన, డూప్లికేట్ (ఏఎస్డిడి) కేటగిరీలలో గుర్తించబడి ముసాయిదా జాబితాలో పేర్లు లేని అర్హులైన ఓటర్లకు మరో అవకాశం కల్పించాలని ఎన్నికల సంఘం నిర్ణయించిందన్నారు.బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లాలి...అర్హులైన ఓటర్ల జాబితాలను పోలింగ్ కేంద్రాలు, గ్రామ పంచాయతీ, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రదర్శించడంతో పాటు ఎన్నికల సంఘం
వెబ్ సైట్ లో అందుబాటులో ఉంచాలని సూచించారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి అర్హులైన ఓటర్లను సంప్రదించి ఎన్యుమరేషన్ ఫారాలు అందజేసి, వాటి సమర్పణ పై అవగాహన కల్పించాలన్నారు. అనుబంధం-ఎ, బి, సి ద్వారా అవసరమైన వివరాలు, ప్రకటన పత్రాలు సమర్పించవచ్చని తెలిపారు. సంబంధిత ఈఆర్ఓ, ఏఈఆర్ఓ, బీఎల్ఓలకు నేరుగా లేదా ఈసీఐ నెట్ యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.ఈ నెల 21వ తేదీలోగా ప్రక్రియ పూర్తి చేయాలి...ఇప్పటికే అదే చిరునామాలో నివసిస్తున్న వారు తగిన ప్రకటనతో పాటు ఎన్యుమరేషన్ ఫారం సమర్పించాలని, రాష్ట్రంలోనే మరో ప్రాంతానికి నివాసం మారిన వారు పాత, కొత్త చిరునామాల వివరాలతో పాటు నివాస ధ్రువీకరణ పత్రాన్ని జతచేసి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో కొత్త ఓటరు నమోదుకు ఇప్పటికే ఫారం-6 సమర్పించిన వారు తిరిగి ఎన్యుమరేషన్ ఫారం సమర్పించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఈ ప్రక్రియపై విస్తృత ప్రచారం నిర్వహించి ఈ నెల 21వ తేదీలోగా పూర్తి చేసి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి...



కలెక్టర్ సి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు నమోదు కాని అర్హులైన ఓటర్లకు మరో అవకాశం కల్పించేలా సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్హులైన ప్రతి ఓటరుకు తుది జాబితాలో పేరు నమోదు చేసుకునే అవకాశం కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శారదాదేవి, ఎన్నికల విభాగం అధికారి రవీంద్ర గుప్తా, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కలిసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



కుత్బుల్లాపూర్ నవంబర్ 7(ప్రజా జ్యోతి) హైదరాబాద్ లోని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా దీపావళి పండగ పర్వదిన శుభాకాంక్షలు తెలుపుతూ కుక్కే సుబ్రహ్మణ్య స్వామి వారి ప్రసాదాని వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ బీఆర్ఎస్ సర్కిల్ జనరల్ సెక్రటరీ కొల్తూర్ మల్లేష్ ముదిరాజ్, పాక్స్ డైరెక్టర్ అర్కల జీతయ్య, బీఆర్ఎస్ యువ నాయకులు శ్రీశైలం యాదవ్, మరియు తదితరులు పాల్గొన్నారు..

ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి. ప్రతి ఇంటా సుఖసంతోషాలు వెల్లివిరియాలి

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్,నవంబర్ 7(ప్రజాజ్యోతి): అంధకారంపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే దీపావళి పండుగను ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు ప్రజలకు ఎమ్మెల్యే దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. దీపావళి పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త ఆశలు, ఆనందాలు, ఆరోగ్యం, ఐశ్వర్యం నింపాలని కోరుకున్నారు.ప్రతి ఇల్లు ఆనందాల దీపాలతో ప్రకాశించాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, సౌభాగ్యం, అభివృద్ధి వెల్లివిరియాలని ఆకాంక్షించారు. సమాజంలో ప్రేమాభిమానాలు, సోదరభావం మరింత పెంపొందించుకుంటూ పండుగను కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని పిలుపు నిచ్చారు.ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు మరోసారి హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

బొల్ల బుచ్చిరెడ్డి దశదిన కర్మ సందర్భంగా ఎమ్మెల్యే నివాళులు



ఉప్పల్, నవంబర్ 7, (ప్రజాజ్యోతి): నారాయణ కాలేజ్ ఈసీఐఎల్ ఏజీఎం శ్రీనివాస్ రెడ్డి తండ్రి స్వర్గీయ బొల్ల బుచ్చిరెడ్డి దశదిన కర్మ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మల్లాపూర్‌లోని వెంకటరమణ కాలనీలో వారి నివాసానికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.

మెడికల్ షాపుల సమస్యలను పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌కు వినతి



కుత్బుల్లాపూర్ నవంబర్ 7(ప్రజా జ్యోతి) మేడ్చల్ జిల్లా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు యరమాద హరి నారాయణ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు నేడు షాపూర్ నగర్‌లోని నివాసంలో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు ఇటీవల డ్రగ్స్ కంట్రోల్ శాఖ అధికారులు మెడికల్ షాపులపై నిర్వహించిన తనిఖీల అనంతరం పలు షాపులకు నిరవధిక సస్పెన్షన్లు విధించడంతో కెమిస్టులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యలను మాజీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై కూన శ్రీశైలం గౌడ్ సానుకూలంగా స్పందించి, ప్రభుత్వం మరియు సంబంధిత మంత్రి, అధికారుల దృష్టి కి. సమస్యలను తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు బ్రహ్మానందం, ముక్తార్ అలీ, కృష్ణ గౌడ్, మధు గౌడ్, మొహమ్మద్ షాకీర్, ప్రభాకర్ గౌడ్, సంతోష్ గౌడ్, నరేష్ గౌడ్, సునీల్ గౌడ్, అభిరామ్ గౌడ్, ప్రదీప్ గౌడ్, శేఖర్ గౌడ్, ప్రవీణ్, రాము, సంగమేష్, నవీన్, అశోక్, షాజహాన్, పవన్ గౌడ్, రాజశేఖర్, శ్రీధర్ గుప్తా, శ్రీధర్, రాజు, విక్రమ్, సత్యనారాయణ తదితర కెమిస్టులు పాల్గొన్నారు.

రుద్రారం శిలాఫలకం తొలగింపు ఘటనపై కేసు నమోదు

రుద్రారం గ్రామానికి చెందిన పలువురిపై కేసు నమోదు
షాబాద్ సీఐ లక్ష్మి రెడ్డి



షాబాద్ నవంబర్ 7 (ప్రజాజ్యోతి) షాబాద్ మండలం రుద్రారం గ్రామంలో మహిళా సంఘం భవనం వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని తొలగించి తీసుకెళ్లిన ఘటనపై షాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 6వ తేదీ రాత్రి సుమారు 9 గంటల సమయంలో రుద్రారం గ్రామంలో ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని, అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు నవంబర్ 7వ తేదీ తెల్లవారుజామున సుమారు 2 గంటల సమయంలో తొలగించి తీసుకెళ్లినట్లు ఫిర్యాదు అందింది. ఈ ఘటనపై గ్రామానికి చెందిన గొల్లగూడెం యాదిరెడ్డి (46) ఇచ్చిన ఫిర్యాదు మేరకు బండ అజయ్, బండి దయాకర్, అల్లాడ భరత్ కుమార్ తదితరులపై షాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు విచారణలో వెల్లడవుతాయని, దర్యాప్తులో తేలిన అంశాల ఆధారంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ పేదింటి ప్రజలకు చేయూత

పాలమాకుల వెంకటయ్యకు రూ.84 వేల సీఎం రిలీఫ్ ఫండ్ ఆర్థిక సాయం



షాబాద్,నవంబర్ 7 (ప్రజాజ్యోతి) భద్రాద్రి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సహకారంతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) రూ.84 వేల చెక్కును పాలమాకుల వెంకటయ్య తండ్రి నరసింహులు గారికి అందజేశారు. రంగారెడ్డి జిల్లా కార్యదర్శి, జాతీయ సమితి సభ్యులు పాలమాకుల జంగయ్య చేతుల మీదుగా ఈ చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలిచేందుకు సహకరించిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు బుద్దుల జంగయ్య, సీపీఐ షాబాద్ మండల కార్యదర్శి పాలమాకుల శ్రీశైలం, ఆనందం, రఘురాం, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సత్యనారాయణ రెడ్డి, మధుకుమార్, రొకయ్య, మల్లయ్య, నక్కల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

సురంగల్‌లో నూతన రేషన్ దుకాణం ప్రారంభం

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం.. సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి
అర్హులైన ప్రతి రేషన్ కార్డుదారుడికి బియ్యం పంపిణీ: చైర్‌పర్సన్ సోనియాదర్శన్



మొయినాబాద్ : నవంబర్ 07 (ప్రజా జ్యోతి) పేద ప్రజలకు నాణ్యమైన ఆహారం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న రేషన్ బియ్యాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ సోనియాదర్శన్ అన్నారు. మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని సురంగల్ గ్రామంలో నూతనంగా రేషన్ డీలర్‌గా నియమితులైన కొత్తపల్లి బిందు విక్రమ్ రెడ్డి బాధ్యతలు స్వీకరించడంతో రేషన్ దుకాణాన్ని పునఃప్రారంభించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ సోనియాదర్శన్‌తో పాటు సీనియర్ నాయకులు పామెన భీంభరత్, షాబాద్ దర్శన్, కౌన్సిలర్లు గడ్డం లక్ష్మి వెంకట్ రెడ్డి, 14వ వార్డు కౌన్సిలర్ కర్రోళ్ల శ్రీధర్ పాల్గొని రేషన్ దుకాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ పేదలకు అందిస్తున్న సన్న బియ్యాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు. రేషన్ బియ్యాన్ని బ్లాక్ మార్కెట్‌లో విక్రయించకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రేషన్ దుకాణంలో ఎలాంటి అక్రమాలకు తావులేకుండా బయోమెట్రిక్ విధానం ద్వారా పారదర్శకంగా బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సత్యనారాయణ, గడ్డం వెంకట్ రెడ్డి, రవీందర్ రెడ్డి, నిర్దుల మహేందర్ రెడ్డి, భాస్కరచారి, విక్రమ్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి, రాములు, ఎండీ షఫీ, కుమార్, ఓం ప్రకాష్ గౌడ్, రామకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బద్ది పోచమ్మ ఆలయములో బంధం నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు



ఉప్పల్, నవంబర్ 7, (ప్రజాజ్యోతి): రామంతాపూర్ డివిజన్ బిఆర్ఎస్ నాయకులు గంధం నాగేశ్వరరావు జన్మదినం సందర్భముగా బద్దిపోచమ్మ అమ్మవారి ఆలయం లో ప్రత్యేక పూజలో పాల్గొన్నారు ఈ కార్యక్రమం లో ఆలయ సభ్యులు బిఆర్ఎస్ నాయకులు కొప్పు నర్సింగ్ రావు ,తుట్ నరసింహ శ్రీకాంత్ గౌడ్ ,అలె రమేష్ మహేందర్ మందపాటి శ్రీనివాస్ రెడ్డి ,రవి తదితరులు పాల్గొన్నారు ...

బాలరాజు యాదవ్‌ను పరామర్శించి సంఘీభావం తెలిపిన బీఆర్ఎస్ నాయకులు



ఎల్బీనగర్ నవంబర్ 7 (ప్రజా జ్యోతి) మాజీ కార్పొరేషన్ చైర్మన్, బీఆర్ఎస్ నాయకుడు దూదిమెట్ల బాలరాజు యాదవ్‌ను పలువురు నాయకులు పరామర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తనపై అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులకు గురిచేస్తోందని బాలరాజు యాదవ్ పేర్కొన్న నేపథ్యంలో, శనివారం ఎల్బీనగర్‌లోని ఆయన నివాసానికి వెళ్లిన సీనియర్ న్యాయవాది బొడిగె అంజయ్య గౌడ్, నల్లమాస ధనుంజయ్ గౌడ్, అంతటి నరేష్, ఉయ్యాల ప్రశాంత్ గౌడ్ తదితర బీఆర్ఎస్ నాయకులు ఆయనను పరామర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బాలరాజు యాదవ్‌కు అండగా ఉంటామని నాయకులు పేర్కొన్నారు.

కేసీఆర్ పై ఆలపించిన పాటను ఆవిష్కరించిన బంటన్న!



ఇబ్రహీంపట్నం నవంబర్ 7 ప్రజాజ్యోతి: తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పై ఆలపించిన పాటను ఆవిష్కరించిన బీఆర్ఎస్ నాయకులు బంటన్న. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, మంచాల మండలం, దాద్‌పల్లి గ్రామానికి చెందిన గాయని పి. పవనిక, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పై ఆలపించిన ప్రత్యేక గీతాన్ని, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటన్న) ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అనితా వెంకటేష్ గౌడ్, గ్రామ నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తూ కోట్లు సంపాదించిన సెక్యూరిటీ గార్డు



హైదరాబాద్ నవంబర్ 7 (ప్రజా జ్యోతి) : ఉపాధి కోసం హైదరాబాద్‌కు వచ్చిన ఓ వ్యక్తి అక్రమ మార్గంలో కోట్లు సంపాదించే స్థాయికి ఎదిగాడు. ఒకప్పుడు సెక్యూరిటీ గార్డుగా పనిచేసిన అతడు.ఆ తర్వాత ఫుడ్ డెలివరీ సంస్థల్లోనూ ఉద్యోగం చేశాడు. కానీ సులభంగా డబ్బు సంపాదించాలనే ఆలోచనతో గంజాయి విక్రయాలు ప్రారంభించి, చివరకు అంతర్రాష్ట్ర డ్రగ్స్ నెట్‌వర్క్‌లో కీలక వ్యక్తిగా మారాడు. చిన్న చిన్న ప్యాకెట్లతో మొదలైన ఈ అక్రమ వ్యాపారం క్రమంగా భారీ స్థాయికి చేరింది. అసోంకు చెందిన భాస్కర్ హజారికా అనే వ్యక్తి ఈ వ్యవహారంలో ప్రధాన నిందితుడిగా పోలీసుల దర్యాప్తులో గుర్తించారు. 2024లో మూడుసార్లు పోలీసులకు పట్టుబడి జైలుకు వెళ్లినా, బెయిల్‌పై బయటకు వచ్చిన తర్వాత తన పద్ధతిని మార్చుకోలేదు. పైగా మరింత మందిని నెట్‌వర్క్‌లో చేర్చుకుంటూ వ్యాపారాన్ని విస్తరించాడు. నెలకు 40 నుంచి 50 కిలోల వరకు గంజాయి విక్రయిస్తూ, కేవలం పది నెలల్లోనే సుమారు రూ.2 కోట్ల విలువైన దందా సాగించినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది.

డా. జెర్రీ స్పెషాలిటీ క్లినిక్ ఉ డయాగ్నోస్టిక్స్ ప్రారంభోత్సవం





ఉప్పల్,నవంబర్ 7,(ప్రజాజ్యోతి): హైదరాబాద్ ఈసీఐఎల్ క్రాస్ రోడ్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన డా. జెర్రీ స్పెషాలిటీ క్లినిక్ ఉ డయాగ్నోస్టిక్స్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి క్లినిక్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ఇలాంటి ప్రత్యేక వైద్య కేంద్రాల ఏర్పాటు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ వైద్య సేవలు అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు , కాసం మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన మిర్యాల ప్రీతం

విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు మిరియాల ప్రీతమ్ దంపతులు



శేరిలింగంపల్లి,నవంబర్ 07 (ప్రజాజ్యోతి): చందానగర్ డివిజన్ పరిధిలోని శివాజీ నగర్ ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మిరియాల ప్రీతమ్,వారి సతీమణి యామిని దివ్య పాఠశాలకు చేరుకొని కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి గారి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటిస్తూ ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించిన మిరియాల ప్రీతమ్ దంపతులు, దీపావళి పండుగను పురస్కరించుకొని విద్యార్థులకు టపాసులు (క్రాకర్స్) అందజేసి వారి ముఖాల్లో చిరునవ్వులు నింపారు.చిన్నారులతో కలిసి పండుగ ఆనందాన్ని పంచుకుంటూ వారిలో ఉత్సాహాన్ని నింపారు.విద్యార్థుల సంతోషమే తమకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని ఈ సందర్భంగా తెలిపారు.చదువులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రోత్సహించారు. ముఖ్యమంత్రి జన్మదినాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమం పట్ల,పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో.. పరదేశి నాయుడు, జమీర్,చింటూ, త్రిలోచ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్, పద్మజ,అఖిల, అంగన్వాడీ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీ నివాసంలో దీపావళి సమ్మేళనానికి హాజరైన మధుయాష్కి గౌడ్



ఎల్బీనగర్ నవంబర్ 7 (ప్రజా జ్యోతి) దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ఢిల్లీలో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నివాసంలో నిర్వహించిన దీపావళి సమ్మేళనానికి ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీకి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ అగ్రనేత సోనియా గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు పలువురు కాంగ్రెస్ ముఖ్యనేతలను ఆత్మీయంగా కలుసుకుని పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మధుయాష్కి గౌడ్ మాట్లాడుతూ.. ఇలాంటి వేడుకలు నాయకుల మధ్య సోదరభావం, ఆత్మీయ అనుబంధాలను బలోపేతం చేయడంతో పాటు దేశ ఐక్యత, ప్రజాస్వామ్య పరిరక్షణ, సమ్మిళిత భారతదేశ నిర్మాణం పట్ల ఉమ్మడి నిబద్ధతను చాటుతాయని పేర్కొన్నారు.

ఒడిశా టు ముంబై గంజాయి రవాణా 60 కేజీల గంజాయి స్వాధీనం



హైదరాబాద్ నవంబర్ 7 (ప్రజా జ్యోతి) :అంతర్రాష్ట్ర గంజాయి రవాణా ముఠా గుట్టును మల్కాజిగిరి పోలీసులు రట్టు చేశారు.ఒడిశా నుంచి హైదరాబాద్ మీదుగా ముంబైకి కారులో తరలిస్తున్న సుమారు రూ.30 లక్షల విలువైన 60 కిలోల గంజాయిని ఎస్ఓటీ ఎల్బీనగర్ జోన్, పోచారం ఐటీ కారిడార్ పోలీసులు సంయుక్తంగా స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు.ఎల్బీనగర్ జోన్ డీసీపీ అనురాధ మాట్లాడుతూ మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి ఆదేశాల మేరకు విశ్వసనీయ సమాచారం ఆధారంగా ఘట్‌కేసర్ మండలం అన్నోజిగూడ గ్రామ శివారులోని మసాలా కంపెనీ సమీపంలో పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో నవంబర్ 7న ఉదయం 11.30 గంటల సమయంలో మారుతీ సుజుకీ ఎస్ఎక్స్4 కారును అడ్డగించి తనిఖీ చేయగా.. వెనుక సీటు వెనుక భాగంలో దాచిన 60 ప్యాకెట్ల గంజాయి బయటపడింది.ఈ వ్యవహారంలో హైదరాబాద్‌లోని బండ్లగూడకు చెందిన మహమ్మద్ అమీర్ (28), చంద్రాయణగుట్ట తూర్ కాలనీకి చెందిన మహమ్మద్ ఇమ్రాన్ ఉద్దీన్ అలియాస్ ఇమ్రాన్ అలియాస్ జిద్దీ (35)లను పోలీసులు అరెస్టు చేశారు. ఒడిశాకు చెందిన పూర్ణచంద్ర మహాపాత్ర అలియాస్ హ్యాపీ వద్ద గంజాయిని కొనుగోలు చేసి.. ముంబై ధారావికి చెందిన యాస్మిన్ చంద్ సయ్యద్ అలియాస్ చంద్ భాయ్‌కు సరఫరా చేసేందుకు తరలిస్తున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది.కిలో గంజాయిని సుమారు రూ.7 వేల చొప్పున కొనుగోలు చేసి.. రూ.15 వేల చొప్పున విక్రయించేందుకు నిందితులు ప్రణాళిక రూపొందించినట్లు పోలీసులు తెలిపారు. గతంలోనూ ఇదే సరఫరాదారు నుంచి రెండుసార్లు గంజాయిని తీసుకున్నట్లు విచారణలో వెల్లడైంది.కాగా, ప్రధాన నిందితుడు మహమ్మద్ అమీర్‌పై గతంలో ఐదు ఎన్‌డీపీఎస్ కేసులు నమోదయ్యాయి. రెండుసార్లు పీడీ యాక్ట్ కింద నిర్బంధించారు. మరో నిందితుడు ఇమ్రాన్‌పై నాలుగు కేసులు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. నిందితుల నుంచి 60 కిలోల గంజాయితో పాటు గంజాయి రవాణాకు ఉపయోగించిన కారును, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. గంజాయి సరఫరాదారు పూర్ణచంద్ర మహాపాత్ర, ముంబైలో సరుకు అందుకోవాల్సిన యాస్మిన్ చంద్ సయ్యద్ ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. వారి కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టారు. డ్రగ్స్ అక్రమ రవాణా, వినియోగంపై సమాచారం తెలిస్తే పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు ఎల్బీనగర్ జోన్ డీసీపీ అనురాధ విజ్ఞప్తి చేశారు.

రాజేంద్రనగర్ నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్ సర్కిల్,అత్తాపూర్ సర్కిల్ పరిధిలో అభివృద్ధి పనులకు శ్రీకారం

రూ.3.60 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన,ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్





రాజేంద్రనగర్, నవంబర్ 07 (ప్రజా జ్యోతి) రాజేంద్రనగర్ నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.
రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల జోరు కొనసాగుతోంది, ఇందులో భాగంగా రూ.3 కోట్ల 60 లక్షల భారీ నిధులతో పలు కీలక ప్రాంతాల్లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన చేశారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని కాటేదాన్, అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి ప్రాంతాల్లో నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. ప్రజలకు మెరుగైన సౌకర్యం కల్పించేందుకు ఈ రోడ్లను నిర్మిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ ఈ రోడ్ల నిర్మాణం పూర్తైతే ఈ ప్రాంతవాసుల ట్రాఫిక్ మరియు రవాణా సమస్యలు చాలా వరకు తొలగిపోతాయని తెలిపారు. నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనే తమ ధ్యేయమని ఆయన పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు దనంజయ్య,నాయకులు సోమ శ్రీనివాస్, ప్రేమగౌడ్, సరికొండ వెంకటేష్, జైపాల్, దత్తు, కాళిదాసు, సత్యనారాయణ, ఓం ప్రకాష్, జగన్, ఓరుగంటి మల్లేష్,కెవిస్ రెడ్డి, కృష్ణ, యాదిరెడ్డి, కిషోర్, సురేష్, రాయిడు లక్ష్మ రెడ్డి బాస శ్రీనివాస్, యాదగిరి,హనుమంత్ సాగర్, సోమ సందీప్, కోట పవన్, శ్రీకాంత్ రెడ్డి, రవీందర్ రెడ్డి,నాగరాజు, శ్రీనివాస్,కృష్ణ, రాము, బండారి యాదగిరి, మదన్, పూజారి రవి, ఆకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా నారాయణ పాఠశాలలో దీపావళి సంబరాలు

విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు.. భారతీయ సంప్రదాయాలకు అద్దం పట్టిన వేడుకలు



అబ్దుల్లాపూర్ మెట్టు / నవంబర్ 07 (ప్రజాజ్యోతి): వెలుగుల పండుగ దీపావళిని పురస్కరించుకుని వనస్థలిపురంలోని నారాయణ పాఠశాలలో ఈ-చాంప్స్ ఆధ్వర్యంలో దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో తమ ప్రతిభను చాటుకున్నారు. పాఠశాల ప్రాంగణాన్ని సంప్రదాయ దీపాలు, రంగురంగుల అలంకరణలు, ఆకర్షణీయమైన ముగ్గులతో అందంగా ముస్తాబు చేశారు. విద్యార్థులు దీపావళి పండుగ విశిష్టత, పురాణ నేపథ్యం, భారతీయ సంస్కృతి సంప్రదాయాల గొప్పతనాన్ని తెలియజేస్తూ పలు కార్యక్రమాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ఏజీఎం హేమాంబర్, ఆర్ఐ రవి ప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కుముదవల్లి, ఈ-చాంప్స్ పరిశోధన, అభివృద్ధి విభాగం అధిపతి మహేశ్వరి, సమన్వయకర్త గాయత్రి, ఉప ప్రధానోపాధ్యాయురాలు సుమ హాజరై విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. విద్యార్థుల్లో చదువుతోపాటు సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. పండుగల ద్వారా భారతీయ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని తెలుసుకోవడంతోపాటు ఐక్యత, సోదరభావం, పరస్పర ప్రేమాభిమానాలను పెంపొందించుకోవాలని సూచించారు. దీపావళి వేడుకలను పర్యావరణహితంగా జరుపుకోవాలని, టపాసుల వల్ల కలిగే కాలుష్యం, ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. సురక్షితమైన పద్ధతుల్లో పండుగను జరుపుకోవాలని అవగాహన కల్పించారు.
ఈ-చాంప్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలు విద్యార్థుల్లో దాగి ఉన్న కళాత్మక ప్రతిభను వెలికితీయడంతోపాటు పండుగల పట్ల అవగాహన పెంపొందించేందుకు వేదికగా నిలిచాయి. విద్యార్థులు, ఉపాధ్యాయుల సందడితో పాఠశాల ప్రాంగణం దీపావళి వెలుగులతో కళకళలాడింది. విద్యతోపాటు సంస్కృతి, సంప్రదాయాలు, సృజనాత్మకతకు ప్రాధాన్యతనిస్తూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి తమ పాఠశాల కృషి చేస్తోందని నిర్వాహకులు తెలిపారు.

మాదాయపల్లిలో సీసీ రోడ్ల పనులు ప్రారంభం

రూ.5 లక్షలు మంజూరు చేసిన కల్వకుర్తి ఎమ్మెల్యే



తలకొండపల్లి,నవంబర్ 07 (ప్రజాజ్యోతి): తలకొండపల్లి మండలం మాదాయపల్లి గ్రామంలోని 3,4 వార్డుల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు శనివారం ప్రారంభమయ్యాయి.కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి రూ.5 లక్షలు మంజూరు చేశారు.3,4 వార్డుల్లో ఏళ్లుగా రోడ్ల సమస్య వేధిస్తోంది.ఈ విషయాన్ని ఉపసర్పంచ్ చిల్కం ఆంజనేయులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.దీంతో నిధులు మంజూరయ్యాయి.సర్పంచ్ గుల్ల సుధాకర్,వార్డు సభ్యులు భూషమోని మహేశ్వరి,సందీప్ గౌడ్,మదిగట్ల యాదయ్య,సత్యం గౌడ్,భూషమోని చంద్రమౌళి,భయ్యా సత్యం,తుడుం శ్రీశైలం,తుడుం భాస్కర్,భయ్య రవి,భయ్యా నిరంజన్,భయ్యా బాలస్వామి,భయ్య చిన్న రాములు,ఎం. పరుశరాములు, భూషమోని నిరంజన్,భయ్యా గౌరయ్య,ఎం.రాజు,ఎం.తేజ,ఎం.ఎల్లయ్య తదితరులు పనుల ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఉపసర్పంచ్ ఆంజనేయులు మాట్లాడుతూ..ఎమ్మెల్యే సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.అండర్ డ్రైనేజీ,సీసీ రోడ్లు,పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు.

48 గంటల్లో యాక్సిడెంట్ కేసును ఛేదించిన క్రైమ్ కానిస్టేబుల్ జాషువా



తలకొండపల్లి, నవంబర్ 07 (ప్రజాజ్యోతి): తలకొండపల్లి మండలంలోని అర్లకుంట తండాకు చెందిన నేనావత్ నరేష్ (35) మరియు అతని సోదరుడు కుమారుడు గౌతమ్ (13) ఇద్దరు కలిసి తేదీ ఈనెల 04 నాడు రాత్రి 10:15 గంటల సమయంలో బైక్ పై హైదరాబాద్ వెళ్తుండగా మార్గమధ్యంలో గద్దగుండు గేటు సమీపంలో ఎదురుగా వచ్చిన గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి వెళ్ళిపోయింది.ఈ ప్రమాదంలో నరేష్ ఎడమ కాలు విరిగిపోగా,గౌతమ్ కు స్వల్ప గాయాలయ్యాయి.బాధితుడి అన్న మధు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఇన్స్పెక్టర్ వి. జానకిరామ్ రెడ్డి దర్యాప్తులో భాగంగా క్రైమ్ కానిస్టేబుల్ బి.జాషువా గత రెండు రోజులుగా తలకొండపల్లి ఎక్స్ రోడ్ నుంచి మహేశ్వరం గేటు వరకు ఉన్న సీసీ కెమెరాలను క్షుణ్ణంగా పరిశీలించి ప్రమాదానికి కారణమైన గుర్తు తెలియని వాహనాన్ని గుర్తించి ఊరుకొండ గ్రామానికి చెందిన వ్యక్తిగా నిర్ధారించారు.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ వి.జానకిరామ్ రెడ్డి మాట్లాడుతూ...ప్రమాదం చేసి పారిపోవడం నేరమని,ఎవరైనా సరే చట్టం నుంచి తప్పించుకోలేరని,సీసీ కెమెరాలు పోలీసులకు మూడో కన్నులా పనిచేస్తున్నాయని,బాధితులకు న్యాయం చేయడానికి తమ సిబ్బంది రేయింబవళ్లు కృషి చేస్తున్నారని అన్నారు.ప్రమాదం జరిగిన వెంటనే బాధితులకు సహాయం చేసి పోలీసులకు సమాచారం ఇవ్వడం ప్రతి పౌరుని బాధ్యతని,వాహనదారులు వేగాన్ని నియంత్రించుకుని ట్రాఫిక్ నిబంధనలు పాటించి తమతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడాలని సూచించారు.కేసును విజయవంతంగా ఛేదించిన క్రైమ్ కానిస్టేబుల్ బి.జాషువాను ఇన్స్పెక్టర్ వి. జానకిరామ్ రెడ్డి,ఎస్సై కె.శేఖర్ మరియు అర్లకుంట తండా గ్రామస్తులు అభినందించారు.



ప్రశాంత వాతావరణంలో దీపావళి జరుపుకోవాలి..

ఇతరులకు ఇబ్బంది కలిగేలా బాణాసంచా పేల్చరాదు

రోడ్లు రహదారులపై దుశ్చర్యలకు పాల్పడితే చర్యలు తప్పవు

ఆదిబట్ల పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎస్.రమేష్



ఇబ్రహీంపట్నం నవంబర్ 7 ప్రజాజ్యోతి: దీపావళి పండుగ సందర్భంగా రహదారులు, ప్రజా ప్రదేశాల్లో బాణసంచా కాల్చడం పై పోలీసులు ఆంక్షలు విధించారు. ప్రజా శాంతి, భద్రతను దృష్టిలో ఉంచుకుని సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నిబంధనలు అమలు చేస్తున్నట్లు ఆదిబట్ల పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎస్.రమేష్ తెలిపారు. ఈ నెల 8వ తేదీ ఉదయం 6 గంటల నుంచి 11వ తేదీ ఉదయం 6 గంటల వరకు ఈ ఉత్తర్వులు అమల్లో ఉంటాయని పేర్కొన్నారు. రాత్రి 8 నుంచి 10 గంటల వరకు మాత్రమే బాణసంచా కాల్చేందుకు అనుమతి ఉంటుందని, ఈ సమయంలోనూ శబ్ద కాలుష్య పరిమితులు దాటకూడదని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆదిబట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలు పోలీసుల సూచనలు పాటిస్తూ పర్యావరణహితంగా, ప్రశాంత వాతావరణంలో దీపావళి జరుపుకోవాలని ఇన్‌స్పెక్టర్ రమేష్ విజ్ఞప్తి చేశారు.

రాయదుర్గం యాదవ సంఘం ఆధ్వర్యంలో సదర్ మహోత్సవం

కార్యక్రమానికి బేరి రామచందర్ యాదవ్ ని ముఖ్యఅతిథిగా ఆహ్వానించిన గోకుల్ యూత్ అసోసియేషన్



శేరిలింగంపల్లి,నవంబర్ 07 (ప్రజాజ్యోతి): రాయదుర్గం యాదవ్ సంఘం ఆధ్వర్యంలో సదర్ మహోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బేరి రామచందర్ యాదవ్ ని ఆహ్వానించిన గోకుల్ యూత్ దానబోయిన రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి నాగపురి అశోక్ యాదవ్,నాగపురి శ్యామ్ యాదవ్, దానబోయిన దినేష్ యాదవ్, ఆహ్వాన కమిటీ సభ్యులు బేరి రామచందర్ యాదవ్ ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అరికెపూడి గాంధీ ఎమ్మెల్యే శేర్లింగంపల్లి వల్లాల నవీన్ యాదవ్ ఎమ్మెల్యే జూబ్లీహిల్స్ మారబోయిన బిక్షపతి యాదవ్ మాజీ ఎమ్మెల్యే శేరిలింగంపల్లి మాధవరం నర్సింగ్ యాదవ్ రవి కుమార్ యాదవ్, రఘునాథ్ యాదవ్, జగదీశ్వర్ గౌడ్, మక్తాల కృష్ణ గౌడ్, గొర్ల వెంకటేశ్ యాదవ్,గోదా నరేందర్ యాదవ్, కాశ్యం అశోక్ యాదవ్, చిట్టబోయిన లడ్డు యాదవ్, కృష్ణ యాదవ్, చిట్టబోయిన నందకిషోర్ యాదవ్,వాసేపల్లి గంగాధర్ రెడ్డి,కొమిరిశెట్టి సాయిబాబా,బొంతు శ్రీదేవి యాదవ్,రాగం నాగేందర్ యాదవ్, గొంటి శంకర్ యాదవ్,మెట్టు కుమార్ యాదవ్,వేమూరి రాములు గౌడ్,మన్నే గంగయ్య ముదిరాజ్, బిఎస్ఎన్ కిరణ్ యాదవ్,కోమలి నాయక్, సాయి ప్రసాద్, భూపతి జహంగీర్ యాదవ్,విష్ణువర్ధన్ రెడ్డి,పాల్గొననున్నారు.ఈ సందర్భంగా బేరి రామ్ చందర్ యాదవ్ మాట్లాడుతూ... గత 60 సంవత్సరాలుగా రాయదుర్గం యాదవ్ సంఘం పెద్దలు సంఘం నాయకులు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది సదర్ పండుగ ఐక్యమత్యానికి చిహ్నంగా జరుపుకునే గొప్ప పండుగ పాడి పశువులను పూజించే గొప్ప పండుగ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజా ప్రతినిధులు యాదవ్ బంధువులు సదర్ పండుగను కార్యక్రమం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.సదర్ పండుగ సంబరాల పండుగ సరదాల పండుగ ఐక్యమత్యాల పండుగ యాదవుల పండుగ, డోలు సన్నాయి మేళాల పండుగ,కళాకారుల పండుగ,దున్నపోతులను ఆడించే పండుగ తరతరాలుగా వస్తున్న పండుగ సంప్రదాయాల పండుగ సంస్కృతికి నిదర్శనం ఈ పండుగమొత్తానికి తెలంగాణ పండుగ వెరసి లోకం మెచ్చిన పండుగ అని బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ అన్నారు.

గెలాక్సీ పబ్లిక్ స్కూల్ ఆధ్వర్యంలో సేవ్ వాటర్ - సేవ్ లైఫ్ పై అవగాహన కార్యక్రమం



రాజేంద్రనగర్, నవంబర్ 07 (ప్రజా జ్యోతి) గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని రాజేంద్రనగర్ సర్కిల్ బండ్లగూడ జాగిర్ పీఎన్‌టీ కాలనీ, బి-బ్లాక్, బండ్లగూడ జాగీర్‌లోని గెలాక్సీ పబ్లిక్ స్కూల్ ఆధ్వర్యంలో నీటిని కాపాడండి -- ప్రాణాలను రక్షించండి అనే నినాదంతో నీటి సంరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వాతావరణ మార్పులు, ఎల్‌నినో ప్రభావం మరియు పెరుగుతున్న నీటి కొరతను దృష్టిలో ఉంచుకుని, ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వినియోగించాలని, వృథా చేయకుండా భవిష్యత్తు తరాల కోసం నీటిని సంరక్షించాలని చిన్నారులు ప్రజలకు సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ షహేలా జునైదీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల నుంచి ప్రారంభమైన అవగాహన ర్యాలీ గ్రాండ్ స్కూల్ చౌరస్తా మీదుగా పీఎన్‌టీ కాలనీ వీధుల గుండా కొనసాగింది. విద్యార్థులు నీటి సంరక్షణకు సంబంధించిన నినాదాలు చేస్తూ, ప్రజలకు నీటి పొదుపు ఆవశ్యకతను వివరించారు.నీటిని వృథా చేయకుండా కుళాయిలను అవసరం లేనప్పుడు మూసివేయడం, వర్షపు నీటిని ఒడిసిపట్టడం, ప్రతి నీటి బొట్టును విలువైనదిగా భావించడం వంటి మంచి అలవాట్లను ప్రతి ఒక్కరూ పాటించాలని విద్యార్థులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం ద్వారా చిన్నారుల్లో సామాజిక బాధ్యతను పెంపొందించడంతో పాటు ప్రజల్లో నీటి సంరక్షణ పట్ల అవగాహన కల్పించడం ప్రధాన ఉద్దేశమని పాఠశాల యాజమాన్యం తెలిపింది. నీరు ఉంటేనే భవిష్యత్తు ఉంటుంది నీటిని కాపాడటం మనందరి బాధ్యత అని పాఠశాల ప్రిన్సిపల్ అన్నారు.

మన్‌మర్రిలో రైతులకు ఖేత్ బచావో అభియాన్‌పై అవగాహన

నేల ఆరోగ్య పరిరక్షణతోనే సుస్థిర వ్యవసాయం

ఎల్‌నినో నేపథ్యంలో వరికి బదులుగా పప్పుధాన్యాలు, నూనెగింజల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలి



షాబాద్ నవంబర్ 7 (ప్రజాజ్యోతి) రైతులు భూసార పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ సుస్థిర వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని మండల వ్యవసాయ అధికారి దండెం విజయచంద్ర సూచించారు. శనివారం షాబాద్ మండలం మన్‌మర్రి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించి, నేల ఆరోగ్య పరిరక్షణ, భూసార పరీక్షలు, సమతుల్య ఎరువుల వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూసార పరీక్షలు చేయించుకొని భూసార ఆరోగ్య కార్డుల ఆధారంగా పంటలకు అవసరమైన ఎరువులను సిఫారసు చేసిన మోతాదులోనే వినియోగించాలని తెలిపారు. సేంద్రియ ఎరువుల వాడకం, పంట అవశేషాల నిర్వహణ, సమగ్ర పోషక యాజమాన్యం, సమగ్ర సస్యరక్షణ, నీటి సంరక్షణ, పంటల వైవిధ్యీకరణ, ప్రకృతి వ్యవసాయం వంటి అంశాలను రైతులకు వివరించారు. ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ యాసంగి సీజన్‌లో వరి సాగుకు బదులుగా పప్పుధాన్యాలు, నూనెగింజలు, కూరగాయల పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని సూచించారు. అవసరానికి మించి రసాయన ఎరువులు, పురుగుమందులు వినియోగించరాదని, పంట అవశేషాలను కాల్చకుండా నేలలో సేంద్రియ కర్బన శాతాన్ని పెంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు. నీటిని పొదుపుగా వినియోగిస్తూ ఆధునిక, పర్యావరణహిత వ్యవసాయ పద్ధతులు పాటించడం ద్వారా సాగు ఖర్చులు తగ్గించుకొని, భూసారాన్ని కాపాడుకుంటూ దీర్ఘకాలికంగా మంచి దిగుబడులు సాధించవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లాలాపేట బందయ్య, ఉపసర్పంచ్ బేగరి శంకరయ్య, వ్యవసాయ విస్తరణ అధికారి మౌనిక, రైతులు సురేష్ గౌడ్, విజయ్ కుమార్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, నవ్వత్ రెడ్డి, వెంకట్ రామ్ రెడ్డి, శంకరయ్య, నర్సింహులు గౌడ్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

శంషాబాద్ జోన్ పరిధిలో మున్సిపల్ కార్మికుల వేతనాల్లో కోతలు విధించకూడదు

తెలంగాణ మున్సిపల్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జైపాల్ రెడ్డి



రాజేంద్రనగర్, నవంబర్ 07 (ప్రజా జ్యోతి) శంషాబాద్ జోన్ పరిధిలో మున్సిపల్ కార్మికుల వేతనాల్లో కోతలు విధించకూడదని తెలంగాణ మున్సిపల్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జైపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ శంషాబాద్ జోన్ పరిధిలోని పారిశుద్ధ్య కార్మికులకు కనీస వేతనాలు రూ.17748 లు, కార్మికుల వేతనం నుండి వారి యొక్క వాటా ఈఎస్ఐ,ఈపీఎఫ్ రూ.2263 లు, ప్రొఫెషనల్ టాక్స్ ఒక గ్రూపులో 7 మంది కార్మికులు ఉంటారు ఒక్క గ్రూపుకు 200 రూపాయలు కట్ చేయాలి అంటే ఒక కార్మికునికి 29 రూపాయలు మాత్రమే కార్మికులకు అన్ని కటింగ్ పోను15455 రూపాయలు ఇవ్వాలన్నారు.శంషాబాద్ జోన్ పరిధిలో కార్మికులకు ప్రొఫెషనల్ టాక్స్ ఒక్క కార్మికుని నుండి 200 రూపాయలు కట్ చేస్తున్నారు.గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న కార్మికులందరికీ ఒకే విధమైన వేతనాలు అమలు పరచాలని అన్నారు.జిహెచ్ఎంసి కమిషనర్ కార్మికులందరికీ సంవత్సరానికి 15 క్యాజువల్,8 జాతీయ పండుగ సెలవులు అమలు చేస్తామని సర్కులర్ నెంబర్:1906/ఫాబె/దీ1/+నవీజ/2026-256, తేది:19-06-2026 రోజు విడుదల చేయడం జరిగింది. శంషాబాద్ జోన్ పరిధిలోని కార్మికులందరికీ అమలు చేయాలన్నారు.శంషాబాద్ జోనల్ కార్యాలయంలో కమిషనర్ గారు లేకపోవడంతో ఇన్చార్జిలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం జోనల్ కార్యాలయంలో సూపర్డెంట్ ను కలిసి మాట్లాడారు సూపర్డెంట్ ఈ నెల నుండి కచ్చితంగా 7 మంది ఒక గ్రూపుకు 200 రూపాయలు మాత్రమే కట్ చేస్తాము అన్నారు.

ప్రతి ఒక్కరు తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేసి వేయాలి

నార్సింగి సర్కిల్ సానిటేషన్ ఇన్స్పెక్టర్ లచ్చిరాం

నార్సింగి సర్కిల్లో నో బిన్ - నో ట్రేడ్ అంశంపై సూచనలు

నార్సింగి గ్రామాల్లో వ్యాపారస్తులకు చెత్త వేర్పాటుపై కౌన్సెలింగ్

వ్యాపార సముదాలలో రెండు డస్ట్ బిన్నులు తప్పనిసరి





రాజేంద్రనగర్, నవంబర్ 07 (ప్రజా జ్యోతి) ప్రతి ఒక్కరు తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేసి వేయాలని నార్సింగి సర్కిల్ సానిటేషన్ ఇన్స్పెక్టర్ లచ్చిరాం సూచించారు.
సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆదేశాల మేరకు, నార్సింగి సర్కిల్ పరిధిలోని నార్సింగి గ్రామంలో నో - బిన్,నో - ట్రేడ్ కార్యక్రమంపై శనివారం నార్సింగి సర్కిల్ సానిటేషన్ ఇన్స్పెక్టర్ లచ్చిరాం అవగాహన కల్పించారు.తడి చెత్త, పొడి చెత్త మరియు హానికర వ్యర్థాలను వేర్వేరుగా నిర్వహించాల్సిన ఆవశ్యకతను వ్యాపారస్తులకు వివరించారు. ప్రతి వ్యాపార సంస్థలో తడి చెత్త, పొడి చెత్త కోసం రెండు ప్రత్యేక చెత్త బిన్లు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.వ్యాపారస్తులు చెత్తను రోడ్లపై, బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా, తడి చెత్త మరియు పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలని సూచించారు.పరిశుభ్రమైన పరిసరాలు, ఆరోగ్యకరమైన సమాజం నిర్మించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు.
ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఉషారాణి, వ్యాపార సంఘాల అధ్యక్షులు వినోద్, వైస్ ఉపాధ్యక్షులు గఫూర్,హాజీ, మున్సిపల్ సిబ్బంది, వ్యాపారస్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

చైతన్యపురిలో లావిష్ జ్యువెలరీ షోరూమ్ ప్రారంభం

స్పీకర్ గడ్డం ప్రసాద్



ఎల్బీనగర్ నవంబర్ 7 (ప్రజా జ్యోతి): చైతన్యపురి హనుమాన్ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన లావిష్ జ్యువెలరీ షోరూమ్‌ను తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శనివారం ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా షోరూమ్ నిర్వాహకులు కావలి లక్ష్మీ నరసింహ స్పీకర్‌కు స్వాగతం పలికి కృతజ్ఞతలు తెలిపారు. బంగారం, వెండి, వజ్రాభరణాలు అందుబాటులో ఉన్నాయని, ఆర్డర్‌పై ప్రత్యేక డిజైన్లలో ఆభరణాలు తయారు చేస్తామని వివరించారు.కేవలం 10 శాతం వేస్టేజీతో ఆభరణాలు తయారు చేయడంతో పాటు, ప్రారంభోత్సవం సందర్భంగా తయారీ చార్జీలు లేకుండా అందిస్తున్నట్లు తెలిపారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ, చక్కటి షోరూమ్‌ను ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు. వినియోగదారులకు నాణ్యమైన ఆభరణాలను సరసమైన ధరలకు అందించి వారి నమ్మకాన్ని పొందాలని సూచించారు. వ్యాపారంలో మరింత అభివృద్ధి సాధించి, భవిష్యత్తులో మరిన్ని శాఖలు ఏర్పాటు చేయాలని ఆకాంక్షించారు.
కార్యక్రమంలో నిర్వాహకుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

కౌకూర్ 189వ డివిజన్‌లో పెండింగ్ సీసీ రోడ్ల పనులపై అధికారుల పరిశీలన



అల్వాల్ నవంబర్ 6 (ప్రజా జ్యోతి) మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు కౌకూర్ 189వ డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్ల పనులపై శుక్రవారం మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా హరిప్రియ కాలనీలో పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్ల పనులతో పాటు కట్ట మైసమ్మ దేవాలయం సమీపంలోని చెరువు లైన్ రోడ్లను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండింగ్ ఇంజనీర్, డీఈ పద్మలత, వర్క్ ఇన్‌స్పెక్టర్ చంద్రశంకర్ పాల్గొని రోడ్ల పరిస్థితిని పరిశీలించారు.ఈ పరిశీలనలో 189వ డివిజన్ కౌకూర్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బండారి లక్ష్మణ్ యాదవ్, వెంకటేష్ యాదవ్, తిరుపతి రావు, మల్లేష్ యాదవ్, వీణ సతీష్, నరేష్, సురేష్ పాల్గొన్నారు. అలాగే కాలనీ వాసులు రాజిరెడ్డి, భాస్కర్, హేమ, రాజు యాదవ్, రఫీ తదితరులు పాల్గొని తమ కాలనీలో నెలకొన్న రోడ్ల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.పెండింగ్‌లో ఉన్న రోడ్డు పనుల సమస్యలను పరిష్కరించి, స్థానిక ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించే దిశగా అధికారులతో చర్చించారు. ప్రజలకు ఎదురవుతున్న మౌలిక వసతుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయడమే లక్ష్యంగా ఈ పరిశీలన కార్యక్రమం నిర్వహించినట్లు నాయకులు తెలిపారు.

ఆశాజ్యోతులను వెలిగిస్తుంది

ఖైదీల జీవితాల్లో మార్పు కోసం మా ప్రయత్నం

తెలంగాణ జైళ్ల శాఖలో ఓపెన్ స్కూలింగ్ ప్రారంభం



హైదరాబాద్(ప్రజాజ్యోతి) జైళ్లలోని ఖైదీలకు విద్యావకాశాలు కల్పించడం, వారి పునరావాసం మరియు జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావడమే లక్ష్యంగా తెలంగాణ జైళ్ల శాఖ, తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ సహకారంతో ఖైదీల కోసం ఓపెన్ స్కూలింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వ విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ యోగితా రాణా ప్రారంభించగా, తెలంగాణ జైళ్ల శాఖ డీజీ డాక్టర్ సౌమ్య మిశ్రా ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. డాక్టర్ యోగితా రాణా మాట్లాడుతూ, మానవ జీవితంలో విద్య యొక్క ప్రాముఖ్యతను, శక్తిని వివరించారు. విద్య అనేది కేవలం జ్ఞానాన్ని, విద్యార్హతలను మాత్రమే కాకుండా ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవం మరియు జీవితంలోని సవాళ్లను ఎదుర్కొనే ధైర్యాన్ని కూడా అందిస్తుందని తెలిపారు. దీపావళి పండుగను ప్రస్తావిస్తూ, దీపావళి పండుగ చీకటిని తొలగించి మన ఇళ్లలో వెలుగులు నింపినట్లే, విద్య అజ్ఞానమనే చీకటిని తొలగించి మన జీవితాల్లో జ్ఞానం, ఆత్మవిశ్వాసం మరియు ఆశాజ్యోతులను వెలిగిస్తుందని పేర్కొన్నారు. ఖైదీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ చదువును కొనసాగిస్తూ ఉజ్వల భవిష్యత్తు వైపు అడుగులు వేయాలని ఆమె పిలుపునిచ్చారు. డాక్టర్ సౌమ్య మిశ్రా మాట్లాడుతూ, తెలంగాణ జైళ్ల శాఖ లక్ష్యం కేవలం ఖైదీలను సురక్షితంగా ఉంచడం, భద్రత కల్పించడం మాత్రమే కాదని, జైళ్లను సంస్కరణ, పునరావాసం, విద్య మరియు నైపుణ్యాభివృద్ధి కేంద్రాలుగా తీర్చిదిద్దడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. విద్య అనేది ఖైదీల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావడానికి అత్యంత ప్రభావవంతమైన సాధనమని, తద్వారా వారు శిక్షాకాలం అనంతరం సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా తిరిగి జీవించేందుకు అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ డైరెక్టర్ కె. లింగయ్య మాట్లాడుతూ, జైళ్ల శాఖకు ఎల్లా తరఫున పూర్తి విద్యా సహకారం అందిస్తామని తెలిపారు. ప్రస్తుత విద్యా సంవత్సరానికి సంబంధించి 70 మంది ఖైదీలు పదవ తరగతి, 15 మంది ఖైదీలు ఇంటర్మీడియట్ కోర్సుల్లో చేరేందుకు ఆసక్తి వ్యక్తం చేశారు. మొత్తం 85 మంది ఖైదీలు ఇప్పటికే ఈ కార్యక్రమంలో చేరేందుకు ముందుకు రావడం సంతోషకరమని డీజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ సమాచార బ్రోచర్లను అధికారికంగా విడుదల చేశారు. జైళ్ల శాఖ ఐజీ ఎన్. మురళీ బాబు, డిఐజీలు డాక్టర్ డి. శ్రీనివాస్, ఎం. సంపత్, చంచల్‌గూడ జైలు సూపరింటెండెంట్ ఎన్. శివకుమార్ గౌడ్, సంగారెడ్డి సూపరింటెండెంట్ సంతోష్ కుమార్ రాయ్, చెర్లపల్లి సూపరింటెండెంట్ జి. ప్రమోద్, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ ఎస్.ఎం. ఖలీద్ అక్తర్ పాల్గొన్నారు.

కంజర్ల విజయలక్ష్మి నోట ముఖ్యమంత్రి మాట..!

మహిళా సంక్షేమ పథకాలు చారిత్రాత్మకమైనవి

తాండూరులో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

ఒంటరి మహిళలు వితంతువు లకు నిత్యవసర సరుకుల పంపిణీ

ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు చెప్పిన కంజర్ల విజయలక్ష్మి





తాండూరు నవంబర్ 7 ప్రజా జ్యోతి :- తాండూర్ నియోజకవర్గంలో అడుగుపెట్టిన కంజర్ల విజయలక్ష్మి ఫౌండేషన్ ద్వారా పల్లె ప్రజలకు చేరువై అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్న కంజర్ల విజయలక్ష్మి పేద ప్రజలకు గర్భిణీ స్త్రీలకు తనదైన శైలిలో సహాయం అందిస్తూ ముందుకు వెళ్తున్నారు. ఉన్నట్లుండి ఒకరోజు ముందుగానే తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఆమె నోట ముఖ్యమంత్రి మాట రావడం ఆశ్చర్యాన్ని కలిగించింది. ఎన్నో విధాలుగా అవమానాలు ఆర్థిక స్తోమత లేక ఇబ్బందులు పడుతున్న మహిళల కోసం తెలంగాణ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంతో మహిళల సంక్షేమం, ఆత్మగౌరవం, ఆర్థిక స్వావలంబనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించి దేశంలోనే ఆదర్శవంతంగ నిలిచారాని చెప్పారు. అదేవిదంగా అర్హులైన పేద కుటుంబాలకు రూ.500కే గ్యాస్ సిలిండర్ అందించడం, గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ చీరలు ఇందిరమ్మ ఇండ్లు వంటి కార్యక్రమాలు మహిళలకు ఆర్థికంగా ఎంతగానో తోడ్పడు తున్నాయన్నారు. మహిళలు కేవలం వంటింటికే పరిమితం కాకుండా ఆర్థికంగా ఎదిగి, సొంతంగా వ్యాపారాలు నిర్వహించే స్థాయికి చేరుకోవాలనే లక్ష్యంతో మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇచ్చి ఆదుకునేలా చేసిన ఘనత ఆయనకే దక్కుతుంది అన్నారు.భర్తను కోల్పోయి, కుటుంబానికి దూరమై ఒంటరిగా జీవనం సాగిస్తున్న మహిళ కోసం రాష్ట్ర సర్కార్ చేస్తున్న కృషి వెలకట్టలేనిద న్నారు.మహిళలకు సమాజం అండగా నిలవాల్సిన అవసరం ఉందని విజయలక్ష్మి పేర్కొన్నారు.మహిళలకు ఆర్థిక భరోసాతో పాటు గౌరవప్రదమైన జీవితం గడిపే విధంగా అందరు సహకరించాలని పిలుపునిచ్చారు. మహిళ కళ్లలో ఆనందం చూడటం కంటే మరొకటి లేదనేది మా ముందున్న ప్రధాన లక్ష్యమన్నారు. అనేకమంది ఆడపడుచులు వృద్ధులు ఒంటరి మహిళల సమక్షంలో తెలంగాణ ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు జరుపుకోవడం కూడా ఓ మరపురాని ఘటమన్నారు.నేడు జరుపుకునే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఒంటరి మహిళలకు కంజర్ల విజయలక్ష్మి ఫౌండేషన్ ద్వారా నిత్యావసర సరుకులు అందించడం మాకు ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. మహిళలకు అండగా నిలిచే ఇలాంటి అనేక సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని ప్రకటించారు.అనంతరం మహిళలతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కేక్ కట్ చేసి తినిపించారు. అదేవిధంగా ముందస్తుగా తెలంగాణ ముఖ్యమంత్రి కి ఫౌండేషన్ తరపున,అలాగే మహిళల తరపున జన్మదిన శు భాకాంక్షలు అంటూ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కార్యవర్గ సభ్యులు,స్థానిక నాయకులు,మహిళలు, యువత పాల్గొన్నారు.

దీపావళి పండుగను ఇందిరమ్మ ఇళ్లలో దీపాలు వెలిగించి జరుపుకోవాలి

పరిగి, నవంబర్ 07 (ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం, దీపావళి పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ పరిగి పట్టణ అధ్యక్షుడు గుండెపల్లి రామకృష్ణారెడ్డి, చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు పరిగి చందు ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఇందిరమ్మ ఇళ్లలో దీపాలు వెలిగించి దీపావళి పండుగను ఆనందంగా జరుపుకోవాలని వారు కోరారు. తెలంగాణ ప్రజల ఆశాకిరణం, పేదల పెన్నిధి అయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం, దీపావళి పండుగ ఒకే రోజు రావడం ఎంతో సంతోషకరమని గుండెపల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా లక్షలాది పేద కుటుంబాల సొంతింటి కల సాకారమవుతోందని పరిగి చందు తెలిపారు. ఈ దీపావళి పండుగ ప్రతి ఇందిరమ్మ ఇంట్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. జ్ఞానమనే దీపాన్ని వెలిగించి చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ప్రేమ, ఐక్యతతో పండుగను జరుపుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి ఆశీస్సులతో పరిగి నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని గుండెపల్లి రామకృష్ణారెడ్డి, పరిగి చందు సంయుక్తంగా తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయురారోగ్యాలు, మరిన్ని ఉన్నత పదవులు లభించాలని, ఆయన చేపడుతున్న సంక్షేమ పథకాలు నిరంతరం కొనసాగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. పరిగి నియోజకవర్గంలోని ప్రజలందరికీ వారు దీపావళి శు భాకాంక్షలు తెలియజేశారు.



ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి

పంట నష్ట పరిహారం కింద ఎకరాకు 25 వేలు చెల్లించాలి

తాండూరు అభివృద్ధి కోసం సీఎం నిధులు కేటాయించాలి

బిఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు ఎస్ వి రెడ్డి

తాండూరు నవంబర్ 7 ప్రజా జ్యోతి :- ప్రస్తుతం ఎల్ నీనో ప్రభావంతో వర్షాలు కురవక వేసిన పంటలు ఎండిపోయే దశకు చేరుకోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని బిఆర్ఎస్ పార్టీ తాండూరు మండల మాజీ అధ్యక్షుడు ఎస్ వీరేందర్ రెడ్డి గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పంట నష్టపరిహారం కింద ఏకరాకు రూ 25 వేల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిదంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మూడు రోజుల పర్యటన కోసం జిల్లాలోని కొడంగల్ నియోజకవర్గానికి రావడం రూ 9800 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయడం సంతోషకరమైనటువంటి విషయమైనప్పటికీ. కేవలం ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం కు నిధులు ఇచ్చి అభివృద్ధి పనులు చేపట్టి ఎంతో పేరుగాంచిన తాండూరు నియోజకవర్గం 19 కిలోమీటర్ల దూరంలో ఉన్నప్పటికీ ఎందుకు పట్టించుకోవడం లేదనే అనుమానాలు వ్యక్తం చేశారు. తాండూర్ నియోజకవర్గం అభివృద్ధి కోసం కూడా కనీసం సగం నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. కోడంగల్ పర్యటనలో భాగంగా తాండూరు నియోజకవర్గం అభివృద్ధిని చేసేందుకు ప్రణాళిక చేయాలని కోరారు. తాండూరు పట్టణం నుండి వెళ్లే ప్రధాన రోడ్లు పూర్తిగా అధ్వానంగా మారాయని ఇట్టి విషయంపై సీఎం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని డిమాండ్ చేశారు.



కొన్సిలర్ గెలుపు మొక్కు.. కాలినడకన బాలాజీ దర్శనం!

విజయంతో మొక్కు నెరవేర్పు.. ప్రజల సుఖసంతోషాల కోసం స్వామివారికి వేడుకోలు



చేవెళ్ల నవంబర్ 07(ప్రజా జ్యోతి): ఎన్నికల్లో విజయం సాధిస్తే కాలినడకన చిలుకూరు బాలాజీ స్వామిని దర్శించుకుంటానని మొక్కుకున్న చేవెళ్ల మున్సిపల్ కౌన్సిలర్ కరికే మీనాక్షి సత్యనారాయణ తన మాట నిలబెట్టుకున్నారు. ఎన్నికల్లో కౌన్సిలర్‌గా విజయం సాధించడంతో మొక్కు తీర్చుకునేందుకు భక్తిశ్రద్ధలతో పాదయాత్ర చేపట్టారు. దేవుని ఎర్రవల్లి వార్డు నుంచి కాలినడకన బయలుదేరి తొలుత చేవెళ్ల శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని, అనంతరం చిలుకూరు బాలాజీ స్వామి సన్నిధికి చేరుకున్నారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా తన విజయానికి స్వామివారి ఆశీస్సులే కారణమని విశ్వసిస్తూ.. తన వార్డు ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని బాలాజీ స్వామిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ పాదయాత్రలో మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం బిజెపి నాయకులు బీజేవైఎం నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట : ఎమ్మెల్యే కాలే యాదయ్య

మాచన్‌పల్లి, పోలారం, గోపిగడ్డ గ్రామాల్లో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాల్లో పాల్గొన్న ఎలుగంటి మధుసూధన్ రెడ్డి



షాబాద్, నవంబర్ 07 (ప్రజాజ్యోతి) షాబాద్ మండలంలోని వివిధ గ్రామాల్లో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. మాచన్‌పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన మహిళా సంఘం భవనాన్ని, పోలారంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనం, మహిళా సంఘం భవనాలను, గోపిగడ్డ గ్రామంలో ఏర్పాటు చేసిన నూతన స్ట్రీట్ లైట్లు, సీసీ రోడ్డు అభివృద్ధి పనులను చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యతో కలిసి రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూధన్ రెడ్డి ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోందని హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. అనంతరం ఆయా గ్రామాల్లో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావాలి చంద్రశేఖర్, సర్దారనగర్ మార్కెట్ చైర్మన్ సురేందర్ రెడ్డి, ఎంపీడీవో అపర్ణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెంటారెడ్డి, సర్పంచులు ప్రభాకర్ రెడ్డి, బోడ రాధాశేఖర్, శ్రీనివాస్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, నవనీత స్వామి, లావణ్య, చెన్నయ్య, నర్సింలు, స్వరూప, మహేందర్ గౌడ్, పవని, చెన్నయ్య, సబిత గోవర్ధన్, పోచయ్య, మంగమ్మ, శాంతమ్మ, యాదయ్య, గోపాల్, స్వాతి, మాణిక్యం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వల్లభ్ నగర్‌లో రోడ్డు పనులను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్





బోయిన్‌పల్లి, నవంబర్ 7 (ప్రజా జ్యోతి): ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ పరిధిలోని వల్లభ్ నగర్‌లో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులను మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కాలనీలో పాదయాత్ర నిర్వహించి, జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.అనంతరం స్థానిక కాలనీవాసులతో మాట్లాడి వారి సమస్యలు, అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, బుచ్చిరెడ్డి, వెంకటేష్, రఫిక్ బాయ్, నరసింహ, శ్రీనివాస్, కిరణ్ గౌడ్ తదితరులు, స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావంతో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు

గ్రామ ప్రజల దాహార్తిని తీర్చేందుకు బోరు మోటార్లు ఏర్పాటు చేసిన సర్పంచ్ నవీన్ కుమార్



చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) నవంబర్ 07 : వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండల కేంద్రంలో ఎల్‌నినో ప్రభావంతో రాబోయే రోజుల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా గ్రామంలో బోరు మోటార్లను ఏర్పాటు చేసి బిగించినట్లు సర్పంచ్ పరిగి నవీన్ కుమార్ తెలిపారు.గ్రామ ప్రజలకు నీటి ఇబ్బందులు కలగకుండా చౌడాపూర్ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో బోరు మోటారును ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..గ్రామ ప్రజలు కూడా తమ పరిధిలో బోర్లు వేసుకుని నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించుకోవాలని కోరారు.వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి గ్రామ పంచాయతీకి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని,గ్రామ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో వెంకన్న గౌడ్,ఉపసర్పంచ్ రాజు,వార్డు సభ్యుడు బందయ్య,కారోబార్ నరేష్,వాటర్‌మ్యాన్ పరిగి శీను తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి సమస్యలపై మంత్రితో చర్చ

అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో కాంగ్రెస్ జేఏసీ నాయకుల భేటీ

సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించిన మంత్రి



కూకట్ పల్లి నవంబర్ 7(ప్రజా జ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గంలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారం, స్థానిక అభివృద్ధి పనులపై చర్చించేందుకు కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ జేఏసీ నాయకులు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, స్థానికంగా నెలకొన్న ఇబ్బందులు తదితర అంశాలను నాయకులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నాయకులు వివరించిన సమస్యలపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సానుకూలంగా స్పందించారని, ప్రజా సమస్యల పరిష్కారానికి అవసరమైన సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.ఈ సమావేశంలో కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాధు ప్రతాప్ రెడ్డి, ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పట్లోళ్ల నాగిరెడ్డి, కూకట్‌పల్లి నియోజకవర్గ పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి బి. సంజీవరావు, కూకట్‌పల్లి క్రిస్టియన్ మైనారిటీ చైర్మన్ మేకల మైఖేల్, కూకట్‌పల్లి డివిజన్ సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇసుక శ్రీనివాస్ రెడ్డి, మాజీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, కంటెస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్థి పెసరి విట్టల్ రెడ్డి, అల్లాపూర్ సీనియర్ నాయకులు సుంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు పన్నాల రాజశేఖర్ రెడ్డి, అల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మొయిజ్ తదితరులు పాల్గొన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేయడమే కాంగ్రెస్ పార్టీ జేఏసీ ప్రధాన లక్ష్యమని నాయకులు స్పష్టం చేశారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నియోజకవర్గ అభివృద్ధి కోసం సమష్టిగా పనిచేస్తామని వారు పేర్కొన్నారు.

రాష్ట్ర ఛాంపియన్‌గా నిలిచిన నిజామాబాద్ జట్టులో ప్రాతినిధ్యం వహించి స్వర్ణపతకం సాధించిన సత్యశోధక్ విద్యార్థిని నర్మల స్నితికా రెడ్డి.

హర్షం వ్యక్తం చేసిన సత్యశోధకు పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్ :నర్సయ్య

సిరికొండ : సిరికొండ మండల కేంద్రంలోకి చెందిన సత్యశోధక్ పాఠశాల విద్యార్థిని నవంబర్ 04 నుంచి 06 వరకు సిద్ధిపేట జిల్లా గజ్వేల్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలికల ప్రాంగణం (గర్ల్స్ ఎడ్యుకేషనల్ హబ్)లో తెలంగాణ రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 70వ స్కూల్ గేమ్స్ రాష్ట్రస్థాయి అండర్-19 బాలికల సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో నిజామాబాద్ జిల్లా బాలికల జట్టు అద్భుత ప్రతిభ కనబరిచి ఛాంపియన్‌గా నిలిచింది. ఈ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన సత్యశోధక్ పాఠశాల విద్యార్థిని నర్మల స్నితికా రెడ్డి జట్టు విజయంలో భాగస్వామిగా స్వర్ణపతకం సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది. రాష్ట్రస్థాయి పోటీల్లో విజేతగా నిలిచిన నిజామాబాద్ జిల్లా జట్టుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సిద్ధిపేట జిల్లా గజ్వేల్ మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిచేటి చందన రవీందర్ ఛాంపియన్‌షిప్ ట్రోఫీని అందజేశారు. రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి విజేత జట్టులో భాగస్వామిగా నిలిచిన స్నితికా రెడ్డిని పలువురు క్రీడాభిమానులు అభినందించారు.

చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే సహించేది లేదు

అల్మాస్‌గూడలో మహిళలపై దాడి అమానుషం

నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి

క్రైస్తవ కమిటీ అధ్యక్షుడు తాళ్లపల్లి నర్సిములు (ఆసాపు)



చేవెళ్ల నవంబర్ 07(ప్రజా జ్యోతి): చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని మహిళలపై భౌతిక దాడులకు పాల్పడటం హేయమైన చర్య అని చేవెళ్ల నియోజకవర్గ క్రైస్తవ కమిటీ అధ్యక్షుడు తాళ్లపల్లి నర్సిములు (ఆసాపు) అన్నారు. రంగారెడ్డి జిల్లా మీర్‌పేట్ మండలం అల్మాస్‌గూడ పరిధిలోని రాజీవ్ గృహకల్ప మారుతి నగర్‌లో క్రైస్తవ మహిళలపై జరిగిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. శనివారం చేవెళ్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థలో చట్టం అందరికీ సమానమని, ఎవరూ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకునే అధికారం లేదని స్పష్టం చేశారు. మహిళలని కూడా చూడకుండా వారిపై దాడులకు పాల్పడటం, అసభ్య పదజాలంతో దూషించడం అమానుషమన్నారు.

బాధితులకు అండగా ఉంటాం

దాడికి పాల్పడిన వారిని పోలీసులు గుర్తించి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత మహిళలకు క్రైస్తవ కమిటీ అండగా ఉంటుందని తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతమైతే సహించేది లేదని హెచ్చరించారు. సమాజంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను ప్రతి ఒక్కరూ ఖండించాలని, మత సామరస్యాన్ని కాపాడాలని నర్సిములు కోరారు.

వర్షాభావ పరిస్థితులు..ఉద్యాన సాగులో మెళకువలు

ఉద్యాన శాఖ అధికారి నవీన



యాచారం, నవంబర్ 07 (ప్రజాజ్యోతి): వర్షాభావ పరిస్థితుల్లో ఉద్యాన సాగులో మెలకువలపై ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో మండల కార్యాలయంలో రైతులకు అవగాహన కల్పించారు. ఉద్యాన పంటలను కాపాడుకోవడానికి రైతులు పాటించాల్సిన జాగ్రత్తలు, ఆధునిక నీటి యాజమాన్య పద్ధతులపై అధికారులు సూచనలు చేశారు. ఉద్యాన శాఖ అధికారి నవీనా మాట్లాడుతూ, వర్షాభావ పరిస్థితుల్లో రైతులు అందుబాటులో ఉన్న నీటిని ప్రణాళికాబద్ధంగా వినియోగించుకుంటూ, ఉద్యాన పంటలను సంరక్షించుకోవాలని అన్నారు. అందుబాటులో ఉన్న నీటిని అవసరానికి అనుగుణంగా వినియోగించుకోవడంతో పాటు నీటి వృథాను అరికట్టాలని చెప్పారు. బిందు సేద్యం ద్వారా డ్రిప్ ఇరిగేషన్ విధానాన్ని అవలంబించాలన్నారు.
ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేసుకుంటూ, వర్షపు నీటి సంరక్షణ వంటి ఆధునిక పద్ధతులను పాటించడం ద్వారా వర్షాభావ పరిస్థితుల్లో కూడా ఉద్యాన పంటలను కాపాడుకోవచ్చని అధికారులు సూచించారు. సెర్ప్ సీసీ స్వరూప, ఖేతీ ఫార్మ్ సభ్యులు ప్రవీణ్, ఉద్యాన విస్తరణ అధికారి నాగేశ్‌తో యాచారం మండలానికి చెందిన పలువురు రైతులు పాల్గొన్నారు.

తాండూరు నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

దీపావళి శుభాకాంక్షలు తె లిపిన టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బుస్సా రాఘవేందర్ రెడ్డి



యాలాల నవంబర్ 7 -ప్రజా జ్యోతి దీపావళి పర్వదినని పురస్కరించుకొని తాండూరు నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ బుస్సా రాఘవేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి పర్వదిన పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త ఆశలు అభివృద్ధి సంతోషాలను తీసుకురావాలని రాఘవేంద్ర రెడ్డి ఆకాంక్షించారు. దీపావళి పండుగను ప్రతి ఒక్కరూ ఆరోగ్య ఐశ్వర్యాలతో వెల్లివిర్యాలని తెలిపారు. చెడుపై మంచి విజయాన్ని సాధించి దీపావళి పర్వదినాన్ని ప్రతి ఒక్కరు సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. తాండూరు నియోజకవర్గం ప్రజలందరూ దీపావళి పండుగను ఆనందోత్సవాలతో భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు.

సాయివిద్యనికేతన్ స్కూల్ విద్యార్థులు

నీరు, విద్యుత్ పొదుపుపై విద్యార్థుల అవగాహన ర్యాలీ



కోటపల్లి నవంబర్ 7(ప్రజా జ్యోతి):కోటపల్లి మండలంపరిధిలోని సాయి విద్య నికేతన్ స్కూల్ యాజమాన్యం శనివారం రోజున విద్యార్థులందరితో కలిసి మండల కేంద్రంలో ర్యాలీగా బయలుదేరి వీధి వీధిన తిరుగుతూ చిట్టి చిట్టి అడుగులతో పరులేడుతూ నీరుకరెంట్ పొదుపు పై నినాదాలు చేస్తూ నీరు, విద్యుత్ భవిష్యత్ తరాలకు ఎంతో అవసరమని, వాటిని జాగ్రత్తగా వినియోగించడం ప్రతి ఒక్కరి బాధ్యతని తెలిపారు. నీటి వృథాను అరికట్టడంతో పాటు, అవసరం లేనప్పుడు విద్యుత్ దీపాలు, ఫ్యాన్లు ఆఫ్ చేయాలని ప్రజలకు సూచించారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

మహా సదర్ సమ్మేళనానికి ముద్దం నర్సింహ యాదవ్‌కు ఆహ్వానం



బోయిన్‌పల్లి, నవంబర్ 7 (ప్రజా జ్యోతి):ఓల్డ్ బోయిన్‌పల్లి యాదవ సంఘం ఆధ్వర్యంలో నవంబర్ 9న నిర్వహించనున్న మహా సదర్ సమ్మేళనానికి హాజరుకావాలని కోరుతూ మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్‌ను సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు.ఈ సందర్భంగా సమ్మేళనానికి సంబంధించిన ఆహ్వాన పత్రాన్ని ఆయనకు అందజేసి, కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు. నవంబర్ 9, సోమవారం సాయంత్రం 6 గంటలకు ఓల్డ్ బోయిన్‌పల్లి ఎక్స్ రోడ్‌లో మహా సదర్ సమ్మేళనం నిర్వహించనున్నట్లు సంఘం సభ్యులు తెలిపారు. యాదవుల ఐక్యత, సంప్రదాయాలు, సంస్కృతిని చాటిచెప్పేలా ఈ వేడుకను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నందు యాదవ్, నర్సింహ యాదవ్, మహేందర్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, రాకేష్ యాదవ్, నవీన్ యాదవ్, మల్లేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ముద్దం సాయిబాబా యాదవ్‌కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు



బోయిన్‌పల్లి, నవంబర్ 7 (ప్రజా జ్యోతి): ముద్దం సాయిబాబా యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సాయిబాబా యాదవ్ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ముద్దం నర్సింహ యాదవ్ ఆకాంక్షించారు. జన్మదిన వేడుకలు ఆత్మీయ వాతావరణంలో జరిగాయి.ఈ కార్యక్రమంలో ఏదుకొండలు, మట్టి శ్రీను, శ్యామ్ సుందర్, ముద్దం మల్లికార్జున్ యాదవ్, బుర్రి యాదగిరి, డీజే సాయి, మహేష్, మోహన్ ముదిరాజ్ తదితరులు పాల్గొని సాయిబాబా యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

టపాసులు వద్దు.. పర్యావరణమే ముద్దు!

పొగతో కాదు.. దీపాల వెలుగులతో పండుగ చేసుకుందాం

విద్యార్థులకు సంస్కృతి స్కూల్ కరస్పాండెంట్ శశిపాల్ రెడ్డి సూచన



చేవెళ్ల నవంబర్ 07(ప్రజా జ్యోతి): దీపావళి పండుగను పర్యావరణానికి హాని కలగకుండా జరుపుకోవాలని సంస్కృతి స్కూల్ కరస్పాండెంట్ అత్తెల్లి శశిపాల్ రెడ్డి సూచించారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 8వ వార్డు పామేనలో ఉన్న సంస్కృతి స్కూల్‌లో శనివారం 'సే నో టు క్రాకర్స్ -- సెలబ్రేట్ గ్రీన్ దీపావళి' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టపాసులు కాల్చడం వల్ల వచ్చే పొగ, విషపూరిత వాయువులతో వాతావరణం కలుషితమవుతుందన్నారు. దీంతో ప్రజలకు శ్వాసకోశ సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని చెప్పారు. ఇప్పటికే వాతావరణ మార్పులు, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. విద్యార్థులు పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచుకోవాలని, ఇతరులకు కూడా చైతన్యం కల్పించాలని కోరారు. టపాసులు కాల్చకుండా మట్టి ప్రమిదల్లో దీపాలు వెలిగించి పర్యావరణహిత దీపావళిని జరుపుకోవాలని సూచించారు. పొగతో కాకుండా వెలుగులతో పండుగ చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రెహానా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana.
Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

మందుబాబులతో “మామ్మూలాటలు”

ట్రాఫిక్ పోలీసుల కొత్త చట్టాలు?
పోలీసుల సొంత నిబంధనలా?
ఒరిజినల్ ఉంటేనే వాహనాలకు విముక్తి
డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో వింత నాటకాలు
నో లొకేషన్ స్లిప్.. నో పారదర్శకత
ఒక్క స్ట్రాతోనే చెకింగ్స్.. ఇదేం పద్ధతి?
మద్యం సేవించని వారికీ తప్పని తిప్పలు
వాహనాల సీజ్‌లో అంతులేని సిత్రాలు
పైరవీలకు ‘నై’.. సామాన్యులకు ‘నై’
ట్రాఫిక్ కంట్రోల్‌లో సిన్సియారిటీ ఏది?
వసూళ్ల విషయంలో మాత్రం ఫుల్ క్లారిటీ
వందలాది కోర్టు తీర్పులు బుట్టదాఖలా?
ట్రాఫిక్ పోలీసుల తీరుతో పౌరుల పాట్లు
మందుబాబుల భయమే పోలీసుల బలమా?
పాస్ పోర్ట్ విసాలపై ప్రభావం
చట్టాలపై పౌరులకు అవగాహన అవసరం

కూకట్ పల్లి నవంబర్ 7(ప్రజా జ్యోతి):- ట్రాఫిక్ నియంత్రణ పేరుతో రోడ్లపై పోలీసుల తనిఖీలు. డ్రంక్ అండ్ డ్రైవ్ పేరుతో వాహనదారుల హడావుడి. బ్రీత్ అనలైజర్ చేతబట్టి రోడ్లపై హల్‌చల్ చేసే సిబ్బంది.ఇదంతా ప్రజల ప్రాణరక్షణ కోసమేనా? లేక తనిఖీల ప్రక్రియలోనే కొత్త వివాదాలకు ఆస్కారం కల్పిస్తున్నారా? అన్న ప్రశ్నలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారుతున్నాయి. మద్యం సేవించి వాహనం నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంలో ఎవరికీ అభ్యంతరం లేదు. కానీ ఆ చర్యల ముసుగులో మద్యం సేవించని వాహనదారులు సైతం అనవసర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే ఆరోపణలు వ్యవస్థ పనితీరుపై అనుమానాలు రేకెత్తిస్తున్నాయి.

ఒరిజినల్ పత్రాల పేరుతో కొత్త నిబంధనలా?

వాహన తనిఖీల సమయంలో ఒరిజినల్ డాక్యుమెంట్లు తప్పనిసరిగా చూపించాలంటూ వాహనదారులపై ఒత్తిడి తెస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం డీజీ లాకర్, “ఎం”పరివాహం వంటి అధికారిక డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లలో అందుబాటులో ఉన్న చెల్లుబాటు అయ్యే వాహన పత్రాలకు గుర్తింపు ఉంది. అయినప్పటికీ డిజిటల్ డాక్యుమెంట్లను పక్కనపెట్టి ఒరిజినల్స్ కోసం పట్టుబడితే అది ఏ నిబంధన ప్రకారం అన్నది స్పష్టం చేయాలి. అధికారుల వ్యక్తిగత అభిప్రాయాలే చట్టమైతే సామాన్య వాహనదారుడి పరిస్థితి ఏమిటి?

ఒక్క స్ట్రాతోనే తీర్పులా? బ్రీత్ అనలైజర్ పరీక్షలపై సందేహాలు

డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో బ్రీత్ అనలైజర్ పరికరాల వినియోగం అత్యంత కీలకమైన అంశం. పరీక్ష నిర్వహించే విధానం, పరికరాల నిర్వహణ, ఫలితాల నమోదు, పరీక్షకు సంబంధించిన ఆధారాలు వంటి అంశాల్లో నిర్దిష్ట ప్రోటోకాల్ పాటించాలి. ఒక్కసారి పరీక్ష నిర్వహించగానే వాహనదారుడిపై తుది నిర్ణయానికి వచ్చేస్తున్నారా? ఫలితంపై అభ్యంతరం ఉంటే తదుపరి నిర్ధారణ పరీక్షకు అవకాశం ఉందా? పరీక్షా ప్రక్రియపై అనుమానాలు తలెత్తకుండా పారదర్శకత ఎందుకు పాటించడం లేదు? అన్న ప్రశ్నలకు ట్రాఫిక్ విభాగం సమాధానం చెప్పాలి.

నో లొకేషన్ స్లిప్

తనిఖీలు నిర్వహించిన ప్రదేశం, సమయం, సంబంధిత అధికారుల వివరాలు, పరీక్ష ఫలితం వంటి సమాచారం రికార్డుల్లో ఉండటం అవసరం. వాహనదారుడికి అందించే రసీదు లేదా అధికారిక పత్రాల్లో వివరాలు స్పష్టంగా లేకపోతే ఫిర్యాదు చేయడానికి ఆధారం ఏముంటుంది? ఏ ప్రదేశంలో తనిఖీ జరిగింది? ఏ అధికారి పరీక్ష నిర్వహించారు? ఏ కారణంతో వాహనం నిలిపివేశారు? వంటి వివరాలు అందుబాటులో ఉండాలి. అవేమి లేకుండానే ఇష్టారీతిన వ్యవహారం పోలీసులు నిర్వహిస్తున్నారు.

మద్యం సేవించని వారికీ మానసిక వేధింపులా?

డ్రంక్ అండ్ డ్రైవ్ నియంత్రణలో భాగంగా ప్రతి వాహనదారుడినీ తనిఖీ చేయడం పోలీసుల విధి. అయితే తనిఖీ పేరుతో అమాయక వాహనదారులను గంటల తరబడి నిలిపివేయడం, అనవసర ప్రశ్నలతో ఇబ్బందులకు గురిచేయడం, సరైన వివరణ ఇవ్వకుండా భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్న ఆరోపణలు కోకొల్లలు.

వాహనాల సీజ్.. రిలీజ్ ప్రక్రియలో అంతులేని గందరగోళం

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో వాహనాలను స్వాధీనం చేసుకోవడం, తిరిగి అప్పగించడం వంటి ప్రక్రియలు చట్టబద్ధంగా జరగాలి. వాహనం సీజ్ చేసినప్పుడు అధికారిక రికార్డు ఇవ్వాలి. విడుదలకు అవసరమైన పత్రాలు, సంబంధిత న్యాయస్థానం లేదా అధికారుల అనుమతి, తదుపరి విధివిధానాలపై స్పష్టత కల్పించాలి. ఒక చిన్న ప్రక్రియ కోసం రోజుల తరబడి కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడితే బాధ్యత ఎవరిది? వాహనదారుడికి తన వాహనాన్ని తిరిగి పొందే విధానం తెలియజేయాల్సిన బాధ్యత పోలీసు యంత్రాంగంపై లేదా?

పైరవీలకు ప్రాధాన్యమా?

మద్యం సేవించినవారికి సంబంధించి వ్యక్తులను బట్టి భిన్నంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పలుకుబడి, పైరవీలు ఉన్నవారికి వెసులుబాటు. సాధారణ వాహనదారులకు మాత్రం నిబంధనల పేరుతో చుక్కలు చూపిస్తున్నారనే విమర్శలు గుప్పుమంటున్నాయి.చట్టం ముందు హోదా, పలుకుబడి, ఆర్థిక స్థాయి ప్రామాణికాలు ఎలా అవుతాయి.చట్టంలో ఏమైనా రెండు రకాలు ఉన్నాయా అనేది నెటిజన్ల సందేహం?

ఫైన్ వసూళ్లలో వేగం.. ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం

ట్రాఫిక్ చలాన్ల వసూళ్ల విషయంలో యంత్రాంగం చూపుతున్న చురుకుదనం, ప్రజల ఫిర్యాదుల పరిష్కారంలోనూ కనిపించాలి. జరిమానా విధించినప్పుడు ఉల్లంఘనకు సంబంధించిన వివరాలు, ఆధారాలు, చెల్లింపు విధానం స్పష్టంగా ఉండాలి. అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఆరోపణలు వస్తున్నా సంబంధిత అధికారులపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదో వాళ్ళ విజ్ఞతకే వదిలేయాలి. ప్రతి చెల్లింపునకు అధికారిక రసీదు తప్పనిసరి. ప్రభుత్వ ఖజానాకు చేరాల్సిన జరిమానా వ్యక్తుల జేబుల్లోకి వెళ్తోందనే ఆరోపణలకు వాళ్ళ వింత చట్టాలే నిదర్శనం.

కోర్టు తీర్పులకూ విలువ లేదా?

ట్రాఫిక్ కేసులకు సంబంధించి న్యాయస్థానాలు ఇచ్చే తీర్పులు, ఆదేశాలు అమలులో నిర్లక్ష్యం జరుగుతోంది.రాత్రి వేళల్లో చేపట్టే



తనిఖీలలో ఎలాంటి నియమాలు,కోర్టు తీర్పులను తుంగలో తొక్కేస్తున్నారు.న్యాయస్థానాల ఆదేశాలను అమలు చేయాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంది. చట్టాన్ని అమలు చేసే వారే చట్టపరమైన ఆదేశాలను విస్మరిస్తున్నారని ప్రజల భావన.పోలీసులు అమలుచేస్తున్న చట్టాలు సామాన్యులను బయపెట్టేలాగా ఉండటంతో న్యాయవ్యవస్థపై, పోలీసు వ్యవస్థపై వారికీ నమ్మకం దెబ్బతింటుంది.

ట్రాఫిక్ కంట్రోల్‌లో సిన్సియారిటీ ఎక్కడ?

డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు కేవలం కేసులు నమోదు చేయడం, వాహనాలు సీజ్ చేయడం, జరిమానాలు విధించడంతో ముగియకూడదు. ప్రమాదాల నివారణ, ప్రజల్లో అవగాహన, నిబంధనల అమలు, అధికారుల బాధ్యతాయుత ప్రవర్తన కూడా అంతే ముఖ్యం. తనిఖీల నిర్వహణకు సంబంధించి రికార్డులు, అధికారిక రిజిస్టర్లు, బ్రీత్ అనలైజర్ పరీక్షా వివరాలు, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను ఉన్నతాధికారులు సమీక్షించాలి.

పౌరులకు చట్టంపై అవగాహన

వాహనదారులు కూడా తమ బాధ్యతలను విస్మరించకూడదు. మద్యం సేవించి వాహనం నడపడం ప్రాణాంతకమైన నేరం. డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్ వంటి అవసరమైన పత్రాలను చెల్లుబాటు అయ్యే రూపంలో కలిగి ఉండాలి. పోలీసుల తనిఖీలకు సహకరిస్తూనే, తమ హక్కులను కూడా తెలుసుకోవాలి. అన్యాయం జరిగితే అధికారిక ఫిర్యాదు మార్గాలను ఆశ్రయించాలి.

చట్టం పేరుతో అధికార దర్పం కాదు.. చట్టబద్ధమైన పాలన కావాలి

మద్యం సేవించి వాహనం నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం సమాజ ప్రయోజనానికి అవసరం. అదే సమయంలో తనిఖీలు నిర్వహించే అధికారులు కూడా చట్టపరమైన పరిధిలోనే వ్యవహరించాలి. ప్రజల భద్రత పేరుతో పౌరుల హక్కులను విస్మరించకూడదు. పోలీసుల అధికారానికి జవాబుదారీతనం తోడైతేనే వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం పెరుగుతుంది. మందుబాబులపై ఉక్కుపాదం మోపాలి.సామాన్యులపై అధికార దుర్వినియోగం జరగకూడదు.చట్టం అందరికీ ఒకటే. అమలులోనూ అదే సమానత్వం కనిపించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

ఇప్పటికైనా ట్రాఫిక్ పోలీసులు కోర్టు తీర్పులకు లోబడి సామాన్యులకు చట్టాల పైన అవగాహనా కల్పిస్తూ పారదర్శకమైన విధులను నిర్వహిస్తారా ?లేక వారి కొత్త నిబంధనలను కొనసాగిస్తా వేచి చూడాల్సిందే..

నేరాల కట్టడికి సీసీ కెమెరాలే కీలకం!

ప్రతి వ్యాపార సంస్థ వద్ద నిఘా నేత్రాలు ఏర్పాటు చేసుకోవాలి
‘నేను సైతం’ కార్యక్రమానికి వ్యాపారులు,ప్రజలు సహకరించాలి


అబ్దుల్లాపూర్‌మెట్, నవంబర్ 07 (ప్రజాజ్యోతి): నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకపాత్ర పోషిస్తాయని, ప్రజల భద్రతకు అవి నిఘా నేత్రాలుగా ఉపయోగపడతాయని అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ రాజు పేర్కొన్నారు. దొంగతనాలు, చోరీలు, అసాంఘిక కార్యకలాపాలు, రోడ్డు ప్రమాదాలను అరికట్టడంతో పాటు నేరాలకు పాల్పడే వారిని గుర్తించడంలో సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషి, ఐపీఎస్ ఆదేశాల మేరకు శనివారం అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వాణిజ్య సంస్థల యజమానులతో ఎస్సైలు సైదులు, ప్రియాంక రెడ్డి, వెంకట్ రెడ్డిలతో కలసి ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు.

నేరాల నియంత్రణలో నిఘా నేత్రాలు..

‘నేను సైతం’ కార్యక్రమంలో భాగంగా ప్రతి వ్యాపార సంస్థ ముందు భాగంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పోలీసులు సూచించారు. దుకాణాలు,వాణిజ్య సముదాయాలు, ప్రధాన రహదారులు, రద్దీ ప్రాంతాల్లో నాణ్యమైన కెమెరాలను ఏర్పాటు చేయడం ద్వారా నిరంతర నిఘా సాధ్యమవుతుందని వివరించారు.సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గుర్తించడంతో పాటు దొంగతనాలు,దోపిడీలు, వాహన చోరీలు వంటి ఘటనలు జరిగినప్పుడు నిందితులను గుర్తించేందుకు ఆధారాలు లభిస్తాయని తెలిపారు. కెమెరాల్లో నమోదైన దృశ్యాలు పోలీసుల దర్యాప్తుకు కీలక ఆధారాలుగా నిలుస్తాయని పేర్కొన్నారు.

ప్రమాదాల నివారణకు.. ప్రజల భాగస్వామ్యం అవసరం

సీసీ కెమెరాలు కేవలం నేరాలు జరిగిన తర్వాత నిందితులను గుర్తించడానికే కాకుండా, నేరాలకు పాల్పడాలనే ఆలోచన ఉన్నవారిలో భయాన్ని కలిగించి నేరాలను నిరోధించడంలోనూ ఉపయోగపడతాయి. రహదారులపై జరిగే ప్రమాదాలు, హిట్ అండ్ రన్ ఘటనలు, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలు, అనుమానాస్పద వాహనాల కదలికలను గుర్తించేందుకు కూడా ఇవి ఎంతగానో సహాయపడతాయి. ముఖ్యంగా నేరాలు, రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో కమ్యూనిటీ సీసీ కెమెరాల ఏర్పాటుకు వ్యాపారులు, స్థానిక ప్రజలు ఆర్థికంగా సహకరించాలని పోలీసులు కోరారు.



కెమెరాల నిర్వహణపైనా శ్రద్ధ వహించాలి

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినంత మాత్రాన సరిపోదని, అవి నిరంతరం పనిచేసేలా నిర్వహణ చేపట్టాలని పోలీసులు సూచించారు. కెమెరాల దిశ, రికార్డింగ్ నాణ్యత, రాత్రివేళల్లో స్పష్టమైన దృశ్యాలు నమోదయ్యే విధానం, రికార్డింగ్ నిల్వ సామర్థ్యంపై దృష్టి సారించాలన్నారు. అవసరమైనప్పుడు పోలీసులు రికార్డింగ్ దృశ్యాలను పరిశీలించేందుకు వీలుగా సహకరించాలని కోరారు.

సైబర్ నేరాలపైనా అవగాహన

ఈ సమావేశంలో సైబర్ నేరాల పట్ల కూడా వ్యాపారులకు పోలీసులు అవగాహన కల్పించారు. ఆన్‌లైన్ చెల్లింపులు, నకిలీ లింకులు, ఓటీపీ మోసాలు, బ్యాంకు ఖాతాల వివరాల సేకరణ వంటి పద్ధతుల్లో సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని వివరించారు. అపరిచితులకు ఓటీపీలు, బ్యాంకు వివరాలు వెల్లడించవద్దని, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దని సూచించారు. నేరరహిత, సురక్షిత సమాజ నిర్మాణం పోలీసుల ఒక్కరి బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడికి కూడా సామాజిక బాధ్యత ఉందని పోలీసులు స్పష్టం చేశారు. వ్యాపారులు, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి ‘నేను సైతం’ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని, ప్రతి ప్రాంతాన్ని సీసీ కెమెరాల నిఘా పరిధిలోకి తీసుకురావడానికి సహకరించాలని అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ రాజు పిలుపునిచ్చారు.

అమరవీరుల త్యాగాలు వృథా కానివ్వం..

ప్రజా విముక్తి పోరాటమే లక్ష్యం
టేకులగూడెంలో విప్లవ అమరవీరులకు ఘన నివాళి..
వారి ఆశయ సాధనకు ఐక్యంగా కదలాలి:
మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య

కారేపల్లి : ప్రజల హక్కులు, భూమి, భుక్తి, విముక్తి కోసం తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలు ఎన్నటికీ మరువలేనివని, వారు కన్న కలల సమాజ నిర్మాణం కోసం ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య పిలుపునిచ్చారు. సింగరేణి మండలం టేకులగూడెం గ్రామంలో శుక్రవారం సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అమరవీరుల సంస్మరణ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.మాస్‌లైన్ మండల కార్యదర్శి, టేకులగూడెం సర్పంచ్ గుమ్మడి సందీప్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో గ్రామానికి చెందిన అమరవీరులు కామ్రేడ్ స్వర్ణపాక లక్ష్మీనరసి, కామ్రేడ్ పాయం లక్ష్మీనారాయణతో పాటు వివిధ ప్రజా ఉద్యమాల్లో ప్రాణత్యాగం చేసిన విప్లవ వీరులను స్మరించుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా గుమ్మడి నర్సయ్య మాట్లాడుతూ.. 1969లో నక్సల్బరి ఉద్యమంతో ప్రారంభమైన భారత కమ్యూనిస్టు విప్లవోద్యమం భూమి, భుక్తి, విముక్తి లక్ష్యంగా దేశవ్యాప్తంగా విస్తరించిందన్నారు. శ్రీకాకుళం, గోదావరి లోయ, ఖమ్మం, వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్ తదితర ప్రాంతాల్లో భూస్వామ్య దోపిడీ, సామాజిక అసమానతలు, అన్యాయాలకు వ్యతిరేకంగా సాగిన పోరాటాల్లో ఎందరో విప్లవకారులు ప్రాణాలర్పించారని గుర్తుచేశారు. ప్రజల విముక్తి కోసం తమ జీవితాలను అంకితం చేసిన అమరవీరుల త్యాగాలు విప్లవోద్యమ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు.

భాగ్యనగర్ తండాలో పారిశుధ్య పనులకు ప్రత్యేక ప్రాధాన్యం

వర్షాల నేపథ్యంలో వ్యాధుల నివారణకు గ్రామవ్యాప్తంగా బ్లీచింగ్ చల్లింపు..
ప్రజారోగ్యమే ప్రథమ లక్ష్యం:
సర్పంచ్ బానోత్ హీరాలాల్

కారేపల్లి : గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు, పరిసరాల పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీలో పారిశుధ్య పనులను ముమ్మరం చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, తుపాను ప్రభావంతో పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా శనివారం గ్రామంలోని అన్ని వీధుల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించారు.శుక్రవారం డ్రై డే కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ఈ పారిశుధ్య పనులను సర్పంచ్ బానోత్ హీరాలాల్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా సీజనల్ వ్యాధులను నివారించవచ్చని, ప్రజారోగ్య పరిరక్షణే తమ తొలి ప్రాధాన్యమని తెలిపారు. వర్షాల అనంతరం ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టడంతో పాటు, గ్రామంలో నిరంతరం పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు కూడా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ పంచాయతీ సిబ్బందికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పెండ్ర అనిల్ కుమార్, వార్డు సభ్యుడు గాంధీ, మాజీ ఎంపీటీసీ బానోత్ రాంచందర్, పంచాయతీ సిబ్బంది హేంచంద్, నంద, రమేష్, రాందాస్, గణేష్, రాధా, లకన్, రాకేష్, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

దీపావళి ఆఫర్ పేరుతో సైబర్ మోసాల వల..

ప్రజలూ తస్మాత్ జాగ్రత్త
ఎయిర్‌టెల్ పేరుతో రూ.2 వేల నకిలీ కానుక..
లింక్ తెరిస్తే బ్యాంకు ఖాతాలకు ముప్పు..
అప్రమత్తంగా ఉండాలని కారేపల్లి సీఐ సునావత్ సాగర్ సూచన

కారేపల్లి : పండుగల వేళ ప్రజలకు ఉచిత కానుకల ఆశ చూపుతూ సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని కారేపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ సునావత్ సాగర్ తెలిపారు. దీపావళి కానుకగా ప్రముఖ టెలికాం సంస్థ ఎయిర్‌టెల్ రూ.2,000 నగదు అందిస్తోందంటూ వాట్సాప్, ఇతర సామాజిక మాధ్యమాల్లో ప్రచారం అవుతున్న సందేశాలు నకిలీవని పేర్కొన్నారు. ఇలాంటి సందేశాలను నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు.ఉచిత కానుకల మాటున మోసం..ఎయిర్‌టెల్ పేరుతో వస్తున్న లింక్‌లకు ఆ సంస్థకు ఎలాంటి సంబంధం లేదని సీఐ తెలిపారు. గుర్తుతెలియని లింక్‌లను తెరిస్తే వ్యక్తిగత వివరాలు, బ్యాంకు ఖాతాల సమాచారం సైబర్ నేరగాళ్లకు చేరే ప్రమాదం ఉందన్నారు. ఉచిత నగదు, బహుమతుల పేరుతో వచ్చే సందేశాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అత్యాశకు పోయి కష్టార్జితాన్ని పోగొట్టుకోవద్దని తెలిపారు.

వైరా నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్

కారేపల్లి : వెలుగుల పండుగ దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని వైరా నియోజకవర్గ ప్రజలకు శాసనసభ్యుడు మాలోత్ రాందాస్ నాయక్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. చెడుపై మంచి, చీకటిపై వెలుగు, అజ్ఞానంపై జ్ఞానం సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండుగ నిలుస్తుందని పేర్కొన్నారు.దీపావళి అనేది కేవలం దీపాలు వెలిగించి సంబరాలు చేసుకునే పండుగ మాత్రమే కాదని, మనిషిలోని అహంకారం, అసూయ, ద్వేషం, చెడు ఆలోచనలను తొలగించుకొని ప్రేమ, మానవత్వం, ధర్మం, సత్యం అనే సద్గుణాలను ఆచరించాలనే గొప్ప సందేశాన్ని అందించే పర్వదినమని తెలిపారు. శ్రీరాముడు రావణుడిపై విజయం సాధించి అయోధ్యకు తిరిగి వచ్చిన సందర్భంగా ప్రజలు దీపాలు వెలిగించి స్వాగతం పలికిన ఆనందోత్సవాలకు దీపావళి ప్రతీకగా నిలుస్తుందని వివరించారు.ఈ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త ఆశలు, నూతనోత్సాహం నింపాలని, ప్రతి ఇంటా ఆనందాల దీపాలు వెలగాలని ఆకాంక్షించారు. ప్రజల మధ్య ప్రేమానురాగాలు, సోదరభావం, ఐకమత్యం మరింత బలోపేతం కావాలని, కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సంతోషంగా పండుగను జరుపుకోవాలని కోరారు.వైరా నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ప్రగతిపథంలో ముందుకు సాగాలని, రైతులు, కార్మికులు, మహిళలు, యువత, పేద ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, సిరిసంపదలు వెల్లివిరియాలని ఆకాంక్షిస్తూ నియోజకవర్గ ప్రజలందరికీ మరోసారి దీపావళి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

జానకి నగర్‌లో వైభవంగా శ్రీ కాళికాదేవి అమ్మవారి జాతర మహోత్సవాలు

మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు,హోమాలు.
పెద్ద సంఖ్యలో పాల్గొననున్న భక్తులు

సూర్యాపేట : దీపావళి పండుగను పురస్కరించుకొని చిలుకూరు మండలం జానకి నగర్ గ్రామంలోని శ్రీ కాళికాదేవి అమ్మవారి దేవాలయం వద్ద మూడు రోజుల పాటు అమ్మవారి జాతర మహోత్సవాలను అంగరంగ వైభవంగా దేవాలయ కమిటీ సభ్యులు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా ప్రతిరోజూ అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, హోమాలు నిర్వహించడంతో పాటు భక్తులకు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనమైన ఏర్పాట్లు చేస్తున్నారు. దాతల సహకారంతో ఈ జాతర మహోత్సవాలను నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.ఈ పవిత్ర జాతర మహోత్సవాలకు గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని దేవాలయ కమిటీ సభ్యులు కోరారు. శ్రీ కాళికాదేవి అమ్మవారి ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నట్లు కమిటీ సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు: దేవాలయ అధ్యక్షులు బట్టు వెంకటేశ్వర్లు, ముఖ్య సలహాదారులు బట్టు శ్రీనివాస్, బట్టు రమణ, బట్టు రమేష్,